


GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 76 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 ఆదివారం 25 మే 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్






## సిఎంలతో పిచ్చాపాటిగా
# చాయ్ కబుర్లు

- కేంద్ర,రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా పనిచేయాలి
- మన అభివృద్ధి వేగాన్ని మరింత పెంచాలి
- నీతి ఆయోగ్ భేటీలో ప్రధాని మోడీ

2 లో




**న్యూఢిల్లీ,మే24(సమయజ్యోతి):**

కేంద్రం, రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా కలిసి పనిచేస్తే.. ఏ లక్ష్యాన్ని అయినా సాధించవచ్చని ప్రధాని మోడీ అన్నారు. ఢిల్లీలో మోడీ అధ్యక్షతన శనివారం నీతి అయోగ్ 10వ పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 'మనం అభివృద్ధి వేగాన్ని పెంచాలి. కేంద్రం, అన్ని రాష్ట్రాలు కలిసి వచ్చి టీం ఇండియాలాగా కలిసి పనిచేస్తే ఏ లక్ష్యం అసాధ్యం కాదు అని చెప్పినట్లు- నీతి అయోగ్ ఎక్స్ పోస్టు ద్వారా వెల్లడించింది. వికసిత్ భారత్ 2047 థీమ్‌తో ఈ కౌన్సిల్ సమావేశం జరిగినట్లు మోడీ వెల్లడించారు.

## ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో
# ఆదర్శవంత లక్ష్యాలు

- వికసిత భారత్ లక్ష్య సాధనలో మాది కీలక భూమిక
- అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక
- అందుకు అనుగుణంగా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్
- నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి ప్రసంగం

02




**న్యూఢిల్లీ,మే24(సమయజ్యోతి):**

వికసిత భారత్ లక్ష్య సాధన మనందరి ఆశయం. అందులో తెలంగాణ కీలక పాత్ర పోషించాలని మా ఆకాంక్ష అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమైందని, ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించామని సీఎం ప్రకటించారు. తెలంగాణ రైజింగ్ విజన్ లోని నాలుగు కీలక అంశాలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, వరల్డ్ క్లాస్ ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తామన్నారు. 2047 నాటికి మన భారత దేశాన్ని సూపర్ పవర్ గా, నెంబర్ వన్ గా నిలబెట్టాలన్న మోదీ సంకల్పాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు.'వికసిత భారత్' ప్రణాళికను రూపొందించడం అభినందనీయమన్నారు. ప్రధాని మోడీ అధ్యక్షతన 11వ నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. పహల్గాంలో మారణకాండ సృష్టించిన ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించి నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, భారత సైన్యానికి అభినందనలు తెలిపారు.




02

## కుటుంబ సమస్యలతో తప్పుకున్న మిల్లా మాగీ

మిస్ వరల్డ్ సంస్థ ఛైర్‌పర్సన్ జూలియా మోర్లే వివరణ

**హైదరాబాద్,మే24(సమయజ్యోతి):**

ఇండియాలో హైదరాబాద్ వేదికగా జరుగుతున్న 72వ మిస్ వరల్డ్ పోటీల నుండి మిస్ ఇంగ్లాండ్ 2025 - మిల్లా మాగీ వైదొలగిన విషయాలపై మిస్ వరల్డ్ సంస్థ స్పందించింది.

## కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో
# భారీ అవకతవకలు

మూడు బ్యారేజీల ఫౌండేషన్‌లోనే లోపాలు

ఇరిగేషన్ శాఖ మంత్రి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

02



**సూర్యాపేట,మే24(సమయజ్యోతి):**

కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవకతవకలు జరిగాయని ఇరిగేషన్ శాఖ మంత్రి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బహిరంగంగా ఆరోపించారు. నిజాలు బయటపడేందుకు జస్టిస్ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్టు స్పష్టం చేశారు. కాలేశ్వరం ప్రాజెక్టులో మూడు బ్యారేజీల ఫౌండేషన్‌లోనే లోపాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు.

## అంతర్గత విషయాలు బయట మాట్లాడడం
# సరికాదు

మా పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఉంది

పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదు

మా పార్టీలోనూ రేవంత్ కోవర్టులు ఉంటే ఉండొచ్చు

కవిత లేఖపై మీడియా సమావేశంలో స్పందించిన కెటిఆర్



02

**హైదరాబాద్,మే24(సమయజ్యోతి):**

పార్టీ అధినేతకు సూచనలు చేయాలనుకుంటే లేఖలు రాయవచ్చునని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదని అన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవిత లేఖపై కెటిఆర్ స్పందించారు. అంతర్గతంగా మాట్లాడే అంశాలు బయట మాట్లాడటం సరికాదని, పార్టీలో అందరం కార్యకర్తలమే..ఇది అందరికీ వర్తిస్తుందని చెప్పారు. తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఉందని, కోవర్టులు సమయం వచ్చినప్పుడు వారే బయటపడతారని పేర్కొన్నారు.



## రానున్న ఐదురోజుల్లో భారీ వర్షాలు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక

**హైదరాబాద్,మే24(సమయజ్యోతి):**

తెలంగాణలో రానున్న ఐదురోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నైరుతి రుతుపవనాలు శనివారం కేరళను తాకాయి. రాబోయే రెండుమూడు రోజుల్లో తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, ఏపీ వరకు విస్తరించేందుకు పరిస్థితులు అనుకూలంగానే ఉన్నాయని తెలిపింది. ఈ నెల 27న పశ్చిమ మధ్య, ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని చెప్పింది. ఇక తెలంగాణలో రాబోయే మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఐదు నుంచి ఏడు డిగ్రీలు తక్కువగా ఉండే అవకాశాలున్నాయని తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఆయా జిల్లాకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. ఆదివారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని పేర్కొంది. 26న నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఈదురుగాలులతో వానలు పడుతాయని చెప్పింది. 27న కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురుస్తాయని చెప్పింది. 28న ఆదిలాబాద్, కుమ్రంభీ ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఐఎండీ ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది.

## ఎవరా దయ్యాలు.. ఏమిటా రహస్యం

బిఆర్ఎస్‌లో ఏం జరుగుతోందన్న చర్చ

పార్టీలో సంచలనంగా మారిన కవిత వ్యాఖ్యలు

**హైదరాబాద్,మే24 (సమయజ్యోతి):**




02

కేసీఆర్ దేవుడు.. కానీ, ఆయన చుట్టూ కొన్ని దయ్యాలు ఉన్నాయి. వాళ్ల వల్ల చాలా నష్టం జరుగుతోందని ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు బిఆర్ఎస్ రాజ కీయాల్లో సంచలనంగా మారాయి. కవిత తాను లేఖ రాసా నని ఒప్పుకున్నారు.

## గోదావరి జలాలను ఎత్తుకుపోతుంటే చూస్తారా?

- బనకచర్లకు అనుమతితో తెలంగాణకు బిజెపి ద్రోహం
- దీనిపై వెంటనే కేంద్రాన్ని, ఎపిని నిలదీయాలి
- మాజీమంత్రి హరీష్ రావు డిమాండ్

**హైదరాబాద్,మే24(సమయజ్యోతి):**



తెలంగాణ నీటి హక్కులను కాలరాస్తూ, గోదావరి జలాలను ఎత్తుకు పోయేందుకు ఏపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఏం చేస్తున్నట్లని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిలదీశారు. ఎలాంటి అనుమతులు లేకుండా రూ. 80 వేల కోట్లతో నిర్మించతలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రం 50శాతం నిధులు, మిగతా 50శాతం ఎఫ్ఆర్‌బీఎం పరిధి మించి రుణ సమీకరణకు ఏపీకి అనుమతించడం అన్యాయం, అనైతికం అని హరీశ్‌రావు మండిపడ్డారు.

## నేడు ఎన్‌డిఏ సిఎంలతో ప్రధాని భేటీ

భేటీకి హాజరు కానున్న డిప్యూటి సిఎంలు

**న్యూఢిల్లీ,మే24(సమయజ్యోతి):**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఎన్డీయే ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రుల కీలక సమావేశం ఆదివారంనాడు న్యూఢిల్లీలో జరుగనుంది. ఈ అత్యున్నత స్థాయి సమావేశం అశోకా హోటల్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ జరుగనుంది. జాతీయ భద్రత, కౌంటర్ టెర్రరిజం, భారత బలగాలు ఇటీవల చేపట్టిన మిలటరీ యాక్షన్, అనంతర క్రమంలో ఎన్డీయే ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలు తదితర అంశాలను ఈ సమావేశంలో చర్చించనున్నట్టు తెలుస్తోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, హోం మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సహా పలువురు కేంద్ర మంత్రులు ఈ సమావేశంలో పాల్గొనున్నారు. ఇండియా ఇటీవల విజయవంతంగా కౌంటర్ టెర్రర్ ఆపరేషన్ నిర్వహించడంపై కీలకంగా ఈ సమావేశం జరుగనుందని అధికార వర్గాల సమాచారం.

మొదటి పేజీ తరువాయి

## అంతర్గత విషయాలు బయట మాట్లాడడం

# సరికాదు

అన్ని పార్టీల్లోనూ కోవర్టులు ఉంటారని, తమ పార్టీలోనూ సిఎం రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చునని అన్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలు పెట్టాం.. అసెంబ్లీలో ఓడిపోయాం.. ఎలా ముందుకు పోవాలని 17 రోజుల పాటు- వేల మంది కార్యకర్తలతో చర్చించాం. ఆ ప్రాసెస్‌లో చాలా మంది డైరెక్ట్‌గా మైక్‌లో మాట్లాడిన వారు ఉన్నారు. కొంత మంది చిట్టీల మీద రాసిచ్చిన వారు ఉన్నారు. కొంత మంది కేసీఆర్‌కు ఉత్తరం అందించండి అని ఉత్తరాలు ఇచ్చిన వారు ఉన్నారు. మా పార్టీలో ప్రజాస్వామిక స్ఫూర్తి ఉంది. మా పార్టీ అధ్యక్షుడికి ఏవైనా సూచనలు చేయాలను కుంటే ఉత్తరాలు రాయొచ్చు. మా పార్టీలో డెమోక్రసీ ఉంది కాబట్టి.. సూచనలు సలహాలు చేస్తూ అధ్యక్షుడికి లిఖిత పూర్వకంగా, ఓరల్‌గా ఇవ్వొచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. పార్టీలో ఏ హోదాలో ఉన్నా.. అంతర్గతంగా మాట్లాడాల్సిన విషయాలు అంతర్గతంగా మాట్లాడితేనే బాగుంటది. అధ్యక్షుడిని కలిసే అవకాశం ఉంది.. ఆఫీస్ బేరర్స్ ఉన్నారు.. వారిని కూడా కలిసే అవకాశం ఉంది. కాబట్టి కొన్ని విషయాలు అంతర్గతంగానే మాట్లాడితే బాగుంటు-ంది.. ఇది అందరికీ వర్తిస్తుంది. అన్ని పార్టీల్లో కోవర్టులు ఉంటారు.. అందులో రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చు అని కేటీఆర్ అన్నారు. తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్ అని,దెయ్యం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. హైకమాండ్ కు డబ్బులిస్తూ రేవంత్ పదవి కాపాడుకుంటున్నారని, ఇడి ఛార్జ్‌షీట్‌లో పేరున్న రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. నాడు ఓటుకు నోటు స్కామ్.. ఇది సీటుకు రూటు- స్కామ్ అని కెటిఆర్ ఎద్దేవా చేశారు. నైతికత ఉంటే ముఖ్యమంత్రి స్వచ్ఛందం గా తప్పుకోవాలని, ఆయన తప్పుకోకుంటే అధిష్టానం తొలగించాలని సూచించారు. రేవంత్ రెడ్డి మాటల మనిషి కాదని, మూటల మనిషి అని చురకలంటించారు. రేవంత్ దిల్లీ వెళ్లి చీకట్లో బిజెపి నేతల కాళ్లు పట్టుకుంటున్నారని, అమిత్ షాను రాత్రి కలిసిన రేవంత్ బయటికొచ్చిగట్టిగా మాట్లాడారని మండిపడ్డారు. నిందలు, దందాలు, చందాలు ఇదే రేవంత్ పని అని విమర్శలు గుప్పించారు. బిఆర్ఎస్ పై నిందలు, కాంట్రాక్టర్లతో దందాలు, దిల్లీకి చందాలు అని కెటిఆర్ దుయ్యబట్టారు. బిజెపి ఎంపిల భూదందాలకు సిఎం వత్తాసు పలుకుతున్నారని, బిజెపి నేతలు రాష్ట్ర కాంగ్రెస్ నేతలను ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు. అందుకే నేషనల్ హెరాల్డ్ కేసుపై నేతలు మాట్లాడట్లేదని అన్నారు. చిత్తశుద్ధి ఉంటే అన్ని అంశాలపై కేంద్రం చర్య తీసుకోవాలని కెటిఆర్ కోరారు. కేంద్రం స్పందన కోసం నెలరోజులు ఎదురు చూస్తామని, నెల తర్వాత పార్టీలో చర్చించి కార్యాచరణ ప్రకటిస్తాం అని కెటిఆర్ స్పష్టం చేశారు. తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్.. దయ్యం రేవంత్ రెడ్డి.. ఈ దయ్యాన్ని, శనిని ఎలా వదిలించాలనేది మా టార్గెట్‌అన్నారు.

మొదటి పేజీ తరువాయి

## సిఎంలతో పిచ్చాపాటిగా

# చాయ్ కబుర్లు

ప్రతి భారతీయుడి లక్ష్యం వికసిత్ భారత్, ప్రతి రాష్ట్రం వికసిత్ అయినప్పుడు.. భారత్ కూడా వికసిత్ అవుతుంది. ఇది 140 కోట్ల మంది పౌరుల ఆకాంక్ష అని మోడీ అన్నారు. కాగా, ఆపరేషన్ సిందూర్ తర్వాత ఈ నితిఅయోగ్ సమావేశానికి రాష్ట్రాలముఖ్యమంత్రులు, గవర్నర్లు హాజరవ్వాలి. కానీ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గతంలో లాగానే ఈ కౌన్సిల్‌కి హాజరవ్వలేదు.ఢిల్లీలోని భారత్ మండపంలో ఈరోజు నీతి ఆయోగ్ కి సంబంధించి కీలక సమావేశం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో జరిగిన ఈ సమావేశంలో 2047 వరకు అభివృద్ధి చెందిన భారతదేశ ప్రణాళికలపై చర్చించారు. ఈ సమావేశానికి ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులు కూడా హాజరయ్యారు. ప్రధాని మోడీ వారితో టీ- తాగుతూ చర్చిస్తున్న ఫొటోలు కనిపించింది.జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతోనూ ప్రధాని మోడీ ముచ్చటించారు. ప్రతిపక్ష ముఖ్యమంత్రులను ప్రధాని మోడీ ఆప్యాయంగా పలకరించారు. మరో ఫోటోలో ప్రధాని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులను కలిసిన దృశ్యం కనిపించింది. చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమిలో భాగం. కానీ.. ప్రధాని మోడీ, ఎంకే స్టాలిన్‌కి మధ్య ఇటీ-వలి భాషా వివాదంపై వాడీవేడి రాజకీయం రాజుకున్న విషయం తెలిసిందే. భాషా వివాదంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కఠిన వైఖరి తీసుకున్నారు. చంద్రబాబు నాయుడు ఈ అంశంపై మిశ్రమ వైఖరిని కనబర్చినట్లు- అనిపించింది. అయితే, నీతి ఆయోగ్ సమావేశం తర్వాత భారత్ మండపంలో ఇద్దరు నాయకులు ప్రధాని మోడీతో చాలా ఆప్యాయంగా కనిపించారు. ముచ్చట్లు- పెడుతూ.. నవ్వులు పూయించారు. మరో ఫోటోలో కాంగ్రెస్ పాలిత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ప్రధాని మోడీని కలిసిన దృశ్యాలు ఉన్నాయి. ఈ చిత్రంలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా కనిపిస్తున్నారు. ప్రధాని మోడీ సీఎం రేవంత్ రెడ్డిని చాలా ఆప్యాయంగా పలకరించారు. ఈ సమావేశంలో, ప్రధాని మోడీ రాష్ట్రాలకు ఓ విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి వేగాన్ని పెంచాలని, కేంద్రం, రాష్ట్రం కలిసి పనిచేస్తే ఏ లక్ష్యమూ అసాధ్యం కాదని ప్రధాని

మొదటి పేజీ తరువాయి

# కుటుంబ సమస్యలతో తప్పకున్న మిల్లా మాగీ

ఇటీవల బ్రిటిష్ మీడియాలో ప్రచారంలో ఉన్న కథనాలపై మిస్ వరల్డ్ సంస్థ ఛైర్‌పర్సన్, జూలియా మోర్లే శనివారం స్పందించారు. ఆ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, మిస్ ఇంగ్లాండ్ మాగీ ఆరోపణలను ఖండించారు. ఈ నెల ప్రారంభంలో, మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ తన తల్లి, కుటంబ సభ్యుల ఆరోగ్యానికి సంబంధించి అత్యవసర పరిస్థితి కారణంగా ఈ పోటీల నుంచి విరమించుకోవాలని సంస్థను కోరినట్లు- ఆమె తెలిపారు. మిల్లా పరిస్థితిని అర్థం చేసుకొని జూలియా మోర్లే వెంటనే స్పందించి, ఆమె కుటు-ంబ సభ్యుల సంక్షేమాన్ని ప్రథమ ప్రాధాన్యతగా పరిగణించారు. తక్షణమే ఆమెను ఇంగ్లాండ్‌కు తిరిగి పంపే ఏర్పాట్లు- చేసినట్లు ఆమె పేర్కొన్నారు. మిస్ మిల్లా మిస్ వరల్డ్ పోటీల నుండి వైదొలిగిన తర్వాత, మిస్ ఇంగ్లాండ్ 1వ రన్నరప్ అయిన మిస్ షార్లెట్ గ్రాంట్ ఆమె ఇంగ్లాండ్ తరపున ప్రాతినిధ్యం వహించేందుకు ముందు కొచ్చారని జూలియా మోర్లే ఆ ప్రకటనలో తెలిపారు. మిస్ షార్లెట్ బుధవారం ఇండియా కు చేరుకున్నారని, మిస్ వరల్డ్ సోదరభావంతో ఆమెను పోటీ-లలో పాల్గొనటకు అనుమతించడం జరిగిందని ఈ పోటీలలో ఆమె పాల్గొంటు-న్నారని ఆ ప్రకటనలో తెలిపారు. ఇటీవల బ్రిటిష్ మీడియాలో ప్రచారంలో ఉన్న కథనాలపై, కొన్ని ÷ఖఔ మీడియా సంస్థలు మిల్లా మాగీ పోటీలలో ఎదుర్కొన్న అనుభవాలపై తప్పుడు, అపవాద కరమైన కథనాలను ప్రచురించినట్లు- సంస్థకు తెలియడంతో ఆ ఆరోపణలను ఖండిస్తూ, ఆ కథనాలు పూర్తిగా నిరాధారమైనవని జూలియా మోర్లే ఆ ప్రకటనలో తెలిపారు. మిస్ వరల్డ్ పోటీల ప్రారంభ సమయంలో మిస్ మిల్లా మాగీ స్వయంగా వ్యక్తపరిచిన భావాలు, ఎడిట్ చేయని వీడియో క్లిప్ లను మిస్ వరల్డ్ సంస్థ విడుదల చేసింది. అందులో ఆమె ఆనందాన్ని, కృతజ్ఞతను, ఈ అనుభవాన్ని మెచ్చుకుంటూ మాట్లాడిన దృశ్యాలు కూడా ఉన్నాయి. తాజాగా ప్రచురితమైన తప్పుడు కథనాలు నిరాధారమైనవని, ఆ ఆరోపణలను ఖండిస్తూ జూలియా మోర్లే ఆ ప్రకటనలో వివరించారు.

మొదటి పేజీ తరువాయి

## కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో

# భారీ అవకతవకలు

హుజూర్‌నగర్‌లో ఇరిగేషన్ శాఖ అధికారులతో ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపేలా ఉన్నాయి. బెరాజీలు కూలిపోయే పరిస్థితి వస్తే ప్రభుత్వంగా విచారణ జరపాల్సిన బాధ్యత మాపై ఉంటుందని మంత్రి అన్నారు. కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఘోష్ కమిషన్‌కు నోటీ-సులు అందిన తర్వాత బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలు ప్రజలు ఖండిస్తున్నారని మంత్రి చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే ఇంజనీర్లు ప్రాజెక్టు లోపాలను గుర్తించి, నివేదిక ఇచ్చారని గుర్తు చేశారు. సమస్యలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన ఏర్పాటు- చేసిన కమిషన్‌ను బద్నాం చేయడం బాధాకరమన్నారు. నిర్మాణం మొదలై నెల రోజుల్లోనే ఇంజనీర్లు లోపాలు గుర్తించారు. కానీ, కమిషన్ల కోసం నాలుగేళ్లు నిర్లక్ష్యంగా వ్యవహరించారని మంత్రి విమర్శలు గుప్పించారు. తుమ్మడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం జరిగి ఉంటే రైతులకు మేలు జరిగేది అన్నారు. కాళేశ్వరం నిర్మాణం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, ఇరిగేషన్ వ్యవస్థ దెబ్బతిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శాశ్వత సాగునీటి ప్రాజెక్టుగా అభివృద్ధి చేయాల్సిన కాళేశ్వరం తప్పుదోవ పట్టడం బాధాకరమని అన్నారు. ఈ వ్యాఖ్యలన్నీ చూస్తే స్పష్టంగా కనిపిస్తున్నది ఒక్కటే గత పాలనలో జరిగిన అవకతవకలు వెలుగులోకి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం గలట్టిగా రంగంలోకి దిగినట్టు ఉంది. ఇక ప్రజలు కూడా ఈ విచారణల్లో నిగ్గు తేలే నిజాల కోసం ఎదురు చూస్తున్నారని వివరించారు.

మొదటి పేజీ తరువాయి

## గోదావరి జలాలను

# ఎత్తుకుపోతుంటే చూస్తారా?

విభజన చట్టం ప్రకారం, కృష్ణా లేదా గోదావరి నదులపై కొత్త ప్రాజెక్టులు నిర్మించాలనుకుంటే రివర్ మేనేజ్మెంట్ బోర్డుల అనుమతి అవసరం. కానీ అందుకు విరుద్ధంగా, రాష్ట్ర పునర్విభజన చట్టంలోని నిబంధనలను ఏపీ ప్రభుత్వం తుంగలో తొక్కుతుంటే అడ్డుకోవాల్సిన కేంద్రం, నిధులిచ్చి సహకరించడం దుర్మార్గం అన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న తీవ్ర అన్యాయం అన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది బిజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉండి ఏం లాభమని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రుణం తీసుకుంటే, ఎఫ్ఆర్‌బీఎం కింద రికవరీ పెట్టారు, కానీ బనకచర్ల విషయంలో మాత్రం అందుకు భిన్నంగా 50శాతం ఎఫ్ఆర్‌బీఎం పరిమితి మించి రుణం తీసుకునేందుకు పర్మిషన్ ఇచ్చారు. తెలంగాణపై సవతి తల్లి ప్రేమ, ఆంధ్రప్రదేశ్‌పై వరాల జల్లులు కురిపిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసే ధైర్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. నాటి సమైక్య పాలకులు పోతిరెడ్డిపాడుతో కృష్ణా జలాల అక్రమ తరలింపుకు ప్రణాళిక వేస్తే, నేటి కాంగ్రెస్ నాయకుల సమక్షంలోనే బనకచర్ల ద్వారా గోదావరి జలాల దోపిడికి మార్గం సుగమం చేస్తున్నారు. కేంద్రాన్ని నిలదీయలేరు, ఏపీతో పోరాటం చేయలేరు. చేతగాని ప్రభుత్వం వల్ల తెలంగాణ నష్టపోయే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వం రాష్ట్ర ప్రయోజనాలకు గొడ్డలి పెట్టుగా మారాయి. నీతి అయోగ్ సమావేశానికి హాజరవుతున్న ముఖ్యమంత్రి ఏపీ అక్రమ ప్రాజెక్టుపై సమావేశంలో చర్చించి, ఏపీ జల దోపిడిని అడ్డుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంత లక్ష్యాలు

1971లో శ్రీమతి ఇందిరా గాంధీ నాయకత్వంలో పాకిస్థాన్ ను ఓడించి, ఆ దేశాన్ని రెండు ముక్కలుగా చీల్చిన చరిత్రను గుర్తు చేశారు. తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన, బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు, ఎస్సీల ఉప వర్గీకరణకు ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందన్నారు. తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను సిద్ధం చేసి కార్యాచరణలో పెట్టినట్లు- చెప్పారు. అభివృద్ధిలో, సంక్షేమంలో ఆయా వర్గాలకు న్యాయమైన వాటా ఇవ్వాలన్నది తమ సంకల్ప మన్నారు. అందుకే తెలంగాణలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన చేపట్టాం. బీసీలకు విద్య, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ.. ఈ రెండు చరిత్రాత్మక నిర్ణయాలను దేశంలోనే మొట్టమొదటగా తెలంగాణ అమలు చేయడం గర్వంగా ఉందన్నారు. దేశవ్యాప్త కుల గణనకు కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు. కులగణనలో తెలంగాణ అనుభవాలను పంచుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు. 2028 నాటికి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యాన్ని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర ఉండేలా విధానాలు రూపొందించినట్లు- సీఎం ప్రకటించారు. మహాలక్ష్మీ ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల రుణాలు, మహిళా సంఘాలకు పాఠశాలల నిర్వహణ, శిల్పారామంలో 100 స్టాళ్లతో మహిళా బజార్ అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు. సోలార్ పవర్ జనరేషన్ లోనూ భాగస్వామ్యం కల్పించి మహిళలను వ్యాపార, పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించే కార్యక్రమాలు అమలు చేశామన్నారు. మన దేశ భవిష్యత్తు మన యువత. తెలంగాణ రాష్ట్ర సాధనలో యువతదే కీలక పాత్ర. అందుకే యువత ఆశయాల సాధనకు అనుగుణంగా యూత్ పాలసీ అమలు చేస్తున్నాం. 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం, ప్రైవేటు- రంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఒకవైపు మానవ వనరులకు డిమాండ్ పెరుగుతున్నా మరోవైపు నిరుద్యోగ సమస్య నెలకొంది. నైపుణ్యాల కొరతే ఈ అంతరానికి కారణమని గుర్తించాం. అందుకే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ-, స్పోర్ట్స్ యూనివర్సిటీ-, పోలీస్ స్కూల్, ఇంటిగ్రే-టె-డ్ మోడల్ స్కూల్స్, ఐటీఐలను అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లుగా ఆధునీకరించి స్కిల్ శిక్షణ ఇస్తున్నామని సీఎం వివరించారు. తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ స్టేట్ గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన, వాటికి అడ్డుకట్ట వేయటంలో139 దేశాల్లో తెలంగాణ నెంబర్-1 స్థానం సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు రూ.5 లక్షల స్వయం ఉపాధి పథకాన్ని జూన్ 2 నుంచి ప్రారంభిస్తామన్నారు. దేశానికి రైతే వెన్నెముక అని, ఆ వెన్నెముక కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతుల ఆత్మహత్యలకు అప్పులే ప్రధాన కారణం. వారిని అప్పుల ఊబి నుండి బయటకు తేవడం, తిరిగి ఆ ఊబిలోకి జారిపోకుండా నిలబెట్టాలన్న లక్ష్యాలతో పని చేస్తున్నామన్నారు. తెలంగాణలో 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి వారిని రుణ విముక్తులను చేశాం. సాగు కోసం రైతు మళ్లీ అప్పుల పాలు కాకూడదన్న ఉద్దేశంతో ఎకరాకు రూ.12 వేల రైతు భరోసా సాయం చేస్తున్నాం. బియ్యానికి మద్ధతు ధరకు అదనంగా క్వింటాల్ కు రూ.500 చెల్లించి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తున్నాం. రైతుకు చేదోడుగా ఉండే వ్యవసాయ కూలీకి రూ.12 వేల ఆర్థిక సాయం చేస్తున్నాం. ఈ రోజు వరి ఉత్పత్తిలో దేశంలో తెలంగాణ నెంబర్ వన్ గా ఉంది. గత ఏడాది 2.90 కోట్ల టన్నుల ఉత్పత్తిని సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచాం. ఈ నేపథ్యంలో రైతుల కోసం చేసే వ్యయాన్ని సంక్షేమ కోణంలో కాక... ఆహార సంపద సృష్టికి పెడుతున్న పెట్టుబడిగా చూడాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. 2047 నాటికి ఇండస్ట్రీ, ఇన్ ఫ్రా విషయంలో అంతర్జాతీయ నగరాల సరసన తెలంగాణను నిలబెట్టే భవిష్యత్తు లక్ష్యంతో తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ ఎంచుకున్నట్లు చెప్పారు.ఈ లక్ష్య సాధనలో తొలి అడుగుగా.. ఏడాదిన్నర కాలంలో అమెరికా, జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా, దావోస్ లలో పర్యటించి రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం మొత్తాన్ని మూడు జోన్లుగా విభజించి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామని, తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ తెలంగాణగా విభజించి వృద్ధి సాధిస్తామన్నారు. తెలంగాణలో కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ విభాగాల్లో మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్, మెట్రో రైల్ సెకండ్ ఫేజ్, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మాన్యూఫాక్చరింగ్ హబ్, అగ్రిబేస్డ్ పరిశ్రమలు ఏర్పాటు- చేస్తామన్నారు. సబర్మతీ రివర్ ఫ్రంట్, గంగా పునరుద్ధరణ ప్రాజెక్ట్ మాదిరిగా తెలంగాణలో మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉందని, మెట్రో సెకండ్ ఫేజ్, రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టులు ప్రస్తుతం డీపీఆర్ ల స్టేజ్ లో ఉన్నాయి. రేడియల్ రోడ్ల నిర్మాణం తెలంగాణ ప్రతిపాదిత డ్రై పోర్ట్ నుండి మచిలీపట్నం పోర్టుకు ఎక్స్ ప్రెస్ హైవే నిర్మాణం తెలంగాణ అభివృద్ధిలో కీలకమవుతాయన్నారు. గుడ్ గవర్నెన్స్ తో అత్యున్నత ప్రమాణాలతో పౌర సేవలను అందిస్తామని , ఇందులో భాగంగా ఇ÷ఖఠఉ కక్షా యాప్ ద్వారా నిర్మాణ రంగానికి వేగం పెంచినట్లు సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను డేటా సెంటర్ హబ్‌గా మార్చాలనే లక్ష్యం పెట్టుకున్నట్లు చెప్పారు. విద్య, వైద్యంలో అంతర్జాతీయ ప్రమాణాలు

మొదటి పేజీ తరువాయి

# ఎవరా దయ్యాలు..ఏమిటా రహస్యం

ఈ లేఖ బిఆర్ఎస్ అంతర్గత రాజకీయాలకే సంబంధించింది తప్ప మరోటి కాదు. తెలంగాణ రాజకీయాలతో దీనికి ఎలాంటి సంబంధంలేదు. బిఆర్ఎస్‌లో జరుగుతున్న నిరంకుశ విధానాలను ఎండగట్టే లక్ష్యంతో కవిత ఈ లేఖ రాసారని అర్థం అవుతోంది. ఇక దయ్యాలు అంటే ఎవరన్న చర్చ అప్పుడే మొదలయ్యింది. కుట్రలు చేస్తున్న ఆ దయ్యాలే.. తన తండ్రికి తాను రాసిన లేఖను లీక్ చేశాయని.. పార్టీలో తనపై అంతర్గతంగా కుట్రలు జరుగుతున్నాయని కవితఆరోపించారు.నిజంగానే కవిత అంటే పడని వారు ఎవరు. పార్టీని గుప్పిట పెట్టుకుని నడిపిస్తున్నది ఆమె సొంత అన్ననే. ఆమనే పెత్తనం చలాయిస్తున్నారు. తరవాత హరీష్ రావు ఉన్నారు. ఆ తరవాత ఒకరిద్దరు ఉన్నా..వారు పార్టీని ప్రభావితం చేసే స్థాయిలో లేరు. దయ్యాలంటే ఈ ఇద్దరేనా అన్న చర్చ సాగుతోంది. కాంగ్రెస్‌కు చెందిన కొందరు నాయకులు కూడా ఇదే కరెక్ట్ అని వ్యాఖ్యానిస్తున్నారు. అన్న కెటిఆర్‌తో కవికు పొసగడం లేదని అంటున్నారు. అమెరికా నుంచి శుక్రవారం రాత్రి హైదరాబాద్‌కు చేరుకున్న కవిత. ఎయిర్‌పోర్టులో మీడియాతో మాట్లాడారు. తాను తన కుమారుడి గ్రాడ్యుయేషన్ వేడుకకు హాజరై తిరిగి వచ్చేసరికి.. లేఖ లీక్ అయ్యిందంటూ హంగామా జరుగుతోందని, ఆ లేఖ రెండు వారాల క్రితం కేసీఆర్‌కు తాను రాసిందేనని స్పష్టత ఇచ్చారు. గతంలో కూడా కేసీఆర్‌కు తన అభిప్రాయాలను ఇలా లేఖ ద్వారా చెప్పానని కూడా ఆమె పేర్కొన్నారు. ఆనటి లేఖ ఇప్పటి వరకు బహిర్గతంకాలేదు. ఇప్పుడే ఎందుకు బహిర్గతం అయ్యిందన్న వాదనా ఉంది. లేదా డవర్షన్ పాలిట్రిక్స్‌లో భాగామా అన్న చర్చ కూడా సాగుతోంది. ఇకపోతే వరంగల్ సభ తరువాత లేఖ ద్వారా తన అభిప్రాయాలను పార్టీ అధినేతకు వెల్లడించానని.. కేసీఆర్‌కు లేఖ రాయడంలో తనకు ఎలాంటి వ్యక్తిగతఎజెండా లేదని ఆమెస్పష్టం చేశారు. తండ్రితో చనువు ఉన్న కవిత వివరాలు నేరుగా చెప్పకుండా లేఖ రాయాల్సిన అసవర ఏముందన్నదే అసలు ప్రశ్న. ఇందులో ఏదో తిరకాసు లేకుంటే లేఖ రాయాల్సిన అవసరమేముంటుంది. పార్టీలో అన్ని స్థాయుల్లో ఉన్న వారూ అనుకునే విషయాలు, దాదాపు సగం తెలంగాణ ప్రజలు అనుకుంటున్న విషయాలను మాత్రమే తాను లేఖలో రాశానని చెప్పారు. నేను కేసీఆర్‌కు లేఖలు రాయడం కొత్తేమీ కాదు. ఆయనకు తరచుగా సమాచారం (ఇస్తాను. నేను లేఖ ద్వారా వ్యక్తపరిచిన అభిప్రాయాల్లో ప్రత్యేకత ఏమీ లేదని ఆమె తేల్చిచెప్పారు. కానీ, ఈసారి తాను రాసిన లేఖ బయటికి రావడం బాధాకరమన్నారు. తనకు వ్యక్తిగతంగా ఎవరిపైనా ద్వేషంగానీ ప్రేమగానీ లేవని ఆమె పేర్కొన్నారు. అయితే, తన తండ్రికి తాను అంతర్గతంగా రాసిన లేఖ బహిర్గతమైందంటే.. దాని వెనుక ఎవరున్నారనే విషయాన్ని పార్టీనాయకులు, తెలంగాణ ప్రజలు అందరూ ఆలోచించాలని.. దీనిపై చర్చ జరగాల్సిన అవసరం ఉందని కవిత అభిప్రాయ పడ్డారు. నిజానికి ఇది అంతర్గ విషయమైనప్పుడు చర్చ ఎందుకో అర్థ కాదు. కేసీఆర్ కుమార్తెనైన నేను రాసిన లేఖే బయటికి వచ్చిందంటే.. ఇక సామాన్యుల సంగతేంటని ప్రశ్నించారు. ఈ

మొదటి పేజీ తరువాయి

# నేడు ఎన్‌డిఏ సిఎంలతో ప్రధాని భేటీ

ఆపరేషన్ సిందూర్, మిలటరీ దాడుల అనంతరం భారతదేశం తీసుకున్న విస్తృత భద్రతా వ్యూహంపై నాయకులు సమావేశంలో చర్చిస్తారని చెబుతున్నారు జాతీయ భద్రత, -టె-ర్రరిజంపై ప్రభుత్వ వైఖరిపై ఈ సమావేశం విస్పష్టమైన సందేశం ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. ఆయా అంశాలపై ఎన్డీయే భాగస్వాముల మధ్య పరస్పర సహకారంపై కూడా చర్చిస్తారు. కాగా, ఇప్పటికే అఖిలపక్ష ఎంపీల బృందం విదేశాల్లో పర్యటిస్తూ, ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న వైఖరిని, పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని ఎండగడుతోంది. భారతదేశ సార్వభౌమాధికారాన్ని, భద్రతకు కట్టు-బడి ఉన్నామనే బలమైన సంకేతాలిస్తోంది. ఇదే సమయంలో దేశీయంగా కూడా జాతీయ భద్రతపై భాగస్వామ్య పక్షాలతో ఎన్డీయే సమావేశం ఏర్పాటు చేసి, ఐక్యగళం వినిపించేందుకు సిద్ధమవుతుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎపి నుంచి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పాల్గొంటారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
S.C రైల్వే యొక్క టెండర్ నోటీసుల వివరాలను మా వెబ్‌సైట్‌లో చూడవచ్చు: www.scr.indianrailways.gov.in
PUB/0603
టెండర్ నోటీసు No. N-SG-36-2025-26-REE-04. తేదీ. 22.05.2025
దక్షిణ సెంట్రల్ రైల్వేలోని సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్/ నాందెడ్ డివిజన్ అధ్యక్షుడు, 16.06.2025 15.00 గంటల వరకు ఇ-టెండరింగ్ ద్వారా ఈ క్రింది పనుల కోసం ఓపెన్ టెండర్లను ఆహ్వానించాడు.
Sl. లేదు.: 1 టెండర్ నెం.: N-SG-36-2025-26-rey-04 తేదీ. 22.05.2025 పని పేరు: 56 స్టేషన్ల వద్ద రింగ్ ఎర్త్ అమరికను అందించడం, సాంప్రదాయిక ఎర్తింగ్ లొకేషన్ బాక్సులు మరియు సిగ్నల్స్ ఎర్తింగ్ సిస్టమ్‌ను మెరుగుపరచడానికి, నాందెడ్ డివిజన్ మీదుగా. సుమారు విలువ: 3,45,49,024 బిడ్ సెక్యూరిటీ డిపాజిట్: 3,22,800/- పూర్తయిన కాలం: 12 నెలల టెండర్ ఫారమ్ ఖర్చు: నిల్
పైన పేర్కొన్న టెండర్ 16.06.2025 న 15.00 గంటలకు మూసివేయబడుతుంది.
మరిన్ని వివరాల కోసం www.ireps.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించండి
సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్/నాందెడ్
A0746
మరింత టెండర్ షరతులు/వివరాల కోసం మరియు థెటెండర్ పత్రాలను డౌన్‌లోడ్ చేయడానికి, దయచేసి వెబ్‌సైట్‌ను https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద సందర్శించం

# సులభతరంగా అర్థమయ్యేలా బోధించాలి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బోధనా నైపుణ్యాలను సమర్థవంతంగా వినియోగించి, విద్యార్థులకు సులభతరంగా పాఠ్యాంశాలు అర్థమయ్యేలా విద్యా బోధన చేయాలని ఎంఈఓ బట్టు రాజేశ్వర్ పేర్కొన్నారు. బాల్కొండ మండల కేంద్రంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఉత్తమ శిక్షకుడు అభిమన్యును సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ గా బోయెడ నరసయ్య, పబ్బ శంకర్, రాస రవి, నటరాజ్, ఎస్ రాజేష్, రమాదేవి, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సుందరంగా రాయసముద్రం చెరువు అభివృద్ధి

## - కార్పొరేటర్ పుష్పానగేష్

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

హైదరాబాద్ ఇంచార్జ్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్ ను గురువారం కలిసి రామచంద్రాపురం డివిజన్ రాయసముద్రం చెరువు ను అభివృద్ధి చేయాలని వినతి పత్రం ఇచ్చినందున హెచ్ఎండిఎ ద్వారా అభివృద్ధి చేయిస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలుపినందున శనివారం జిహెచ్ఎంసి ఇరిగేషన్ డీఈ నళిని ఏఈ పావని మరియు హెచ్ఎండిఎ డిఈ జగన్మోహన్ ఏఈ రంజిత్ ఇరువురితో కలిసి సంయుక్తంగా రాయసముద్రం ను సందర్శించి అభివృద్ధి గురించి కార్పొరేటర్ చర్చించారు హైదరాబాద్ లో ఉన్న దుర్గం చెరువు మల్కం చెరువుల కంటే సుందరమైన ప్రదేశంగా తీర్చి దిద్ది బోటింగ్ పార్క్ క్లాక్ టవర్ సైక్లింగ్ ట్రాక్ వాకింగ్ ట్రాక్ అమ్యూజ్మెంట్ పార్క్ ఓపెన్ జిమ్ ఫౌంటైన్ లైటింగ్ ట్రీస్ మరియు ఇతర పరికరాలతో రాయసముద్రం చెరువును అభివృద్ధి చెయ్యాలని తెలంగాణ రాష్ట్రంలోనే అపురూపంగా అభివృద్ధి చెయ్యాలని అధికారులను జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేష్ ఆదేశించారు కార్పొరేటర్ తో తిరుమల్ గౌడ్ బొమ్మ చంద్రశేఖర్ గుప్తా వాసుదేవ్ చిగురు శ్రీను మల్లా రెడ్డి యాదయ్య విశ్వనాథం రావు శివరామకృష్ణ వీరస్వామి గోపాల కృష్ణ సహదేవ్ గౌడ్ మోహన్ రెడ్డి భుజంగ రెడ్డి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరవింద్, వేల్పూర్ మార్కెట్ డైరెక్టర్ ఇమ్రాన్ ఖాన్, మైనార్టీ అధ్యక్షుడు జావిద్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి శ్రీనివాస్ ప్రవీణ్ గౌడ్, తౌటు గంగాధర్, కుందరపు శీను, గంగ మల్లు, సట్ల ప్రవీణ్, బద్రి విద్యాసాగర్, తేజ బిట్టు రాము, సయ్యద్ మజార్, సయ్యద్ రియాజ్ అలీ, షేక్ వహాబ్, నవీన్, చాట్ల నరేష్, జలాల్పూర్ నర్సారెడ్డి, గోపు ఉషన్న పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మార్కౌట్లు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ పట్టణంలో మేజర్ గ్రామపంచాయతీ కార్యానిర్వాహక అధికారి రజినీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారంతో రెండవ రోజున ఇందిరమ్మ గృహా నిర్మాణానికి మార్కవుట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో రజినీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ మండల యూత్ ఉపాధ్యక్షులు విక్కీ, నాయకులు మొహమ్మద్ యునుస్, కుందరాపు శ్రీనివాస్, మేక సతీష్, గోపు ఉషన్న, సాయన్న, పురుషోత్తం, పృథ్వీరాజు పాల్గొన్నారు.



# విద్యాసామర్థ్యాల పెంపునకు కృషి చేయాలి

**సమయజ్యోతి ప్రతినిధి భూపాల్ పల్లి**

ఉపాధ్యాయులు విద్యార్థుల్లో విద్యాసామర్థ్యాల పెంపునకు కృషి చేయాలని భూపాలపల్లి జిల్లా ఘనపురం మండలము చెల్పూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలువుల అశోక్ అన్నారు ఐదు రోజుల పాటు చెల్పూర్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న స్కూల్ అసిస్టెంట్ బయాలజీ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు సమావేశంలో వారు మాట్లాడారు ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను విధిగా ఆయా పాఠశాలల్లో అమలు చేసి విద్యాసామర్థ్యాల పెంపుకు కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లాను రాష్ట్రంలో ముందజ లో నిలుపాలని పేర్కొన్నారు ఐదు రోజులపాటు బయో ఫిజికల్ సైన్స్ రిసోర్స్ పర్సన్లు శక్తి వంచన లేకుండా కృషి చేసి సామర్థ్యారిత బోధన కెపాసిటీ బిల్డింగ్ చేశారని ప్రయోగాలు టి.ల్ ఎం ల తయారీ యూనిట్ ప్లాన్ లెసన్ ప్లాన్ అకాడమిక్ స్టాండర్డ్స్ హాట్ ఫుల్ ఎస్ లైఫ్ స్కిల్స్ తదితరల మీద శిక్షణ ఇవ్వడం జరిగిందని శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో జీవశాస్త్రం భౌతిక శాస్త్ర రిర్సర్స్ సంకోజు సతీష్ కుర్రి శ్రీనివాస్ ఈ కుమారస్వామి మామిడి సురేష్ భజన్ నాయక్ అనిల్ కుమార్ గోనె శ్రీనివాస్ సుమన్ పాల్గొనగా శిక్షణలో సుమారు 230మంది శిక్షణ పొందారని పేర్కొన్నారు శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాము ఐదు రోజులపాటు చెల్పూర్ ఉన్నత పాఠశాలలో జరిగిన శిక్షణలో భౌతిక జీవశాస్త్రము మీద ఎన్నో విషయాలు నేర్చుకున్నామని గతంలో కంటే ఈసారి శిక్షణ భిన్నంగా ఉందని వేసవి ఎండను సైతం లెక్కచేయకుండా శిక్షణ కార్యక్రమానికి సకాలంలో హాజరై పూర్తిస్థాయిలో శిక్షణ పొందామనే సంతృప్తిని వ్యక్తం చేశారు అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోర్సు డైరెక్టర్ అశోక్ ఐదు రోజులపాటు అందరికీ రుచికరమైన శుచికరం అయిన భోజనాన్ని అందించారని అదేవిధంగా ఉదయం స్నాక్స్ సాయంత్రం మజ్జిగను అందించి మా అందరికీ ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవడం జరిగిందని



ఉపాధ్యాయులు అందరూ అశోక్ సార్ సేవలను కొనియాడారు శిక్షణలో భాగంగా కేటీపీకి చెందిన ఇంజనీర్లు యోగ ధ్యానం పై రెండు గంటల పాటు శిక్షణ అందించారు ఈ శిక్షణ లో బాపు రావు బయాలజీ ఫోరం అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి డా మార్క వీణా వాణి కామిడి సతీష్ రెడ్డి కుసుమ వెంకటేశ్వర్లు బిల్లా రఘునాథ్ రెడ్డి రాజ బాబు తంగళ్ళ పల్లి కుమార్ స్వామి రేగూరి శుభాకర్ రెడ్డి వేల్పుల రాజు పద్మజ పాకాల శ్రీనివాస్ రెడ్డి బొమ్మ తిరుపతి రెడ్డి కొమ్మ జ్యోతి వసుధ ప్రియ కొండ శ్రీనివాస్ గొట్టె ముక్కుల రవి భీమేశ్వర్ రాచకొండ భాస్కర్ ఆనంద్ రమేష్ పాల్గొన్నారు రిసోర్స్ పర్సన్స్ ను కోర్స్ డైరెక్టర్ అశోక్ టీచర్లు సన్మానించారు

# వంతెన చెంత బురదతో చింత

**సమయజ్యోతి న్యూస్ మే 24 బజార్ హత్నూర్**

బజార్ హత్నూర్ మండలం లోని కొలరి వాగు పైన వంతెన నిర్మాణం పూర్తి చేసి ఇరు వైపుల రోడ్డు నిర్మాణం మరిచారు రాబోవు వర్షాకాలంలో వాహనాలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు ఇచ్చోడ నుంచి సోనాల మహారాష్ట్ర లోనీ కిన్వట్ తదితర ప్రాంతాలకు అర్ అండ్ బీ రోడ్డు పైన వంతెన నిర్మాణం పూర్తి చేసి రోడ్డు పైన మొరం వేసి వదిలేశారు చిన్న పాటి వర్షానికి వాహనాలు బురదలో కూరుకుపోతున్నవి సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ప్రయాణికులకు ఇబ్బందులు తొలగించగలరు అని ప్రయాణికులు కోరుతున్నారు



# మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన కానుకగా స్థానిక సంస్థల విజయాన్ని అందించాలి

## - కేశు వేణు, తాహెర్ బిన్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**

పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన కానుకగా స్థానిక సంస్థల విజయాన్ని అందించాలని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కేశవ వేణు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకల్లో భాగంగా ఆలయాల్లో పూజలు, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన కానుకగా స్థానిక సంస్థల ఎన్నికల్లో, కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించి ఆయనకు బహుమతిగా ఇవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి మహేష్ కుమార్ గౌడ్ కృషిని కొనియాడారు. మహేష్ కుమార్ గౌడ్ ఆయురారోగ్యాలు, క్షేమంగా ఉండాలని జిల్లా, నగర ప్రజల తరపున ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతా రెడ్డి రాజారెడ్డి, రాష్ట్ర ఎన్ఎస్యుఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, సీనియర్ నాయకులు రత్నాకర్, పిసిసి ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్, పిసిసి మాజీ కార్యదర్శి రాంభూపాల్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దయాకర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈసా పార్లమెంట్ మా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, జిల్లా సేవల అధ్యక్షులు సంతోష్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్, మహిళా నాయకులు మఠం రేవతి, సుజాత, పోల ఉష, విజయలక్ష్మి, విజయ, అపర్ణ, అవిన్, కొండపాక రాజేష్, సిరికొండ గంగారెడ్డి పాల్గొన్నారు.



# అటవీ శాఖ అనుమతులు, అభివృద్ధి దిశగా మంత్రుల సమీక్షా సమావేశం

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో మే 24.**

ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో పంచాయతీరాజ్, ఆర్%డ%బీ శాఖల మౌలిక సదుపాయాల పనులకు అటవీ శాఖ అనుమతుల జాప్యం తలెత్తుతోంది. ఈ సమస్యకు ఉమ్మడిపరిష్కారం చూపేందుకు శనివారం హైదరాబాద్ సచివాలయంలో అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ భేటీలో అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ, నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో పాటు ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, సీసీఎఫ్‌లు, డీఎఫ్ఓలు, ఐటిడిఏ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు వెడ్మా బొజ్జు పటేల్, కోవా లక్ష్మీ, పాల్వాయి హరీష్, అనిల్ జాదవ్, ఎంఎల్సీ దండే విఠల్‌లు మాట్లాడారు. అటవీ అనుమతులు ఆలస్యమవడం వల్ల అభివృద్ధి పనులు ఆలస్యం అవుతున్నాయని తెలిపారు. అధికారుల నివేదికలు, ప్రజాప్రతినిధుల సూచనలు పరిగణనలోకి తీసుకున్న మంత్రులు, సమస్యను త్వరగా పరిష్కరించి అభివృద్ధి పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. శాఖల మధ్య సమన్వయంతో పనుల వేగాన్ని పెంచాలని నిర్ణయించారు.



# బాధితులకు సీఎంఅర్ఎఫ్ చెక్కులు అందజేత

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లా బాల్రెడ్డి చేతుల మీదుగా బాధితులకు తొమ్మిది లక్షల ఇరవై రెండు వేల రూపాయల విలువైన 22 చెక్కులను అందజేశారు. పేదల ఆరోగ్య చికిత్స కోసం చొరవ తీసుకుని సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చొరవ తీసుకున్న నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షులు గజ్జల రాజు, నాయకులు శ్రీనివాస్ గౌడ్, తలారి నర్సింహులు, నరేష్, ప్రశాంత్, ఆంజనేయులు, షాదుల్ పాల్గొన్నారు.



# పిసీసీ అధ్యక్షులుమహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

మెండోరా మండల కేంద్రంలో శనివారము వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ముత్యంరెడ్డి ఆధ్వర్యంలో పిసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు, కార్యకర్తలకు అందజేశారు. ఆయన జన్మదినం కానుకగా స్థానిక సంస్థల్లో విజయం అందించాలని కార్యకర్తలకు స్ఫూర్తినిచ్చారు.



సమయజ్యోతి
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# దుబారా పథకాలను సమీక్షించాలి !

ఈ మధ్య తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు ఆదాయం పెంచడమెలా అన్న దానిపై అధికారులతో వరుస సమీక్షలు చేశారు. ఆదాయాలు తెచ్చిపెట్టే శాఖల్లో అలసత్వం లేకుండా చూడాలని, అవసరమైతే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఉపయోగించాలని సూచించారు. ఉన్న ఆదాయాలను ఎకాకెకిన డబుల్ కావాలని కోరుకుంటున్నారు. ఎందుకంటే వీరు ఓటు బ్యాంక్ కోసం అమలు చేస్తున్న పథకాలకు నిధులు కావాలి. చేసిన అప్పులకు వడ్డీలు కట్టాలి. ప్రస్తుతం ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న టాస్క్ ఇదే..రోడ్లు వేయడం, ఆస్పత్రులు కట్టడం, విద్యారంగానికి కేటాయింపులు పెంచడం,ఉద్యోగ ఖాళీలను పూర్తిగా భర్తీ చేయడం వంటివన్నీ తదుపరి ప్రాధాన్యంలో ఉన్నాయి. అప్పులకు వడ్డీలు కట్టడం, జీతాలు, పెన్షన్లు ఇవ్వడంతోనే ప్రభుత్వాల పనితీరు సరిపోతోంది. కొత్త పథకాలు. ఆలోచనలు లేకుండా పోతున్నాయి. దీనికంతటికీ గుదిబండ పథకాలు,పెన్షన్లే ప్రధాన కారణమని చెప్పుకోవాలి. అయితే ఆదాయం పెరగాలని చూస్తున్న ముఖ్యమంత్రులు ఖర్చులను తగ్గించుకోవడం, దుబారాలు తగ్గించడం, గుదిబండ పథకాలను పక్కన పెట్టడంపై ఆలోచన చేయడం లేదు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వం అందచేస్తున్న కిలో రూపాయి బియ్యం పథకం గుదిబండగా మారింది. ఇటీవల ఇంటింటికి బియ్యం సరఫరా పేరుతో జరిగిన దోపిడీకి ఎపి ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. ఇచ్చే రూపాయి బియ్యం కూడా వాహనాల ద్వారా ఇంటింటికి పంపిణీకి గత జగన్ ప్రభుత్వం చేపట్టగా దానిని ఇటీవల కూటమి ప్రభుత్వం రద్దు చేసింది. గుడ్డిలో మెల్ల అన్నచందంగా ఇది కొంత ఆదా అయినట్లే భావించాలి. అలాగే దీనివల్ల లబ్ధిపొందుతున్న వారిలో ఎంతమంది అర్హులో గుర్తించడం లేదు. గుడ్డిగా బియ్యం సరఫరా చేస్తున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కనీసం సగం కార్డుదారులు అనర్హులని ఏ గ్రామం వెళ్లినా ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలాంటి వారిని ఏరివేస్తే సగం భారం తప్పుతుంది. కానీ ఓట్లతో ఇమిడివున్న పథకం కావడంతో పాలకులు దీనిజోలికి పోవడం లేదు. పేదలకు పట్టెడన్నంపెట్టాల్న సంకల్పంతో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆరామారావు 1983 ఉగాది రోజు ప్రారంభంచారు. పేదలకు అన్నం పెట్టాలన్న ఆలోచనతో ఉమ్మడి ఎపిలో కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టారు. దాదాపు 42 ఏళ్ల కిందటి మాట. కానీ ఇప్పుడు అదే బియ్యం ధర 40 నుంచి 50కిచేరింది. కానీ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కిలో రూపాయకే బియ్యం ఇస్తున్నారు. ఈ బియ్యాన్ని అమ్ముకోవడం, వ్యాపారం చేసుకోవడం అన్నది జరుగుతోంది. చాలామంది హోటళ్లకు అమ్ముకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై దాదాపు 26రూపాయలకు పైగానే సబ్సిడీ ఇస్తోంది. ఇలా ఖర్చుతో కూడుకున్న పథకం అమలు చేయడం ఎంతవరకు న్యాయం. ప్రజల డబ్బును దుబారా చేస్తున్న ఈ పథకం విధానాన్ని సమీక్షించాలి. ఆదాయ పథకాలపై కాకుండా దుబారా పథకాలపైనా సమీక్షిస్తే నిజాయితీ తెలుస్తుంది. పక్కదారి పడుతున్న పథకంపై కన్నేయాల్సిందే. నిరుపేదలకు ఉచిత పథకాలపై సమీక్షించ కుంటే తెలుగు రాష్ట్రాల్లో ఆర్థికమాంద్యం కూడా తీవ్ర ప్రభావం చూపగలదు. ప్రజలు చెమటోడ్చి పన్నుల రూపంలో కట్టిన డబ్బులు వృధా పథకాలతో దుబారా చేస్తున్న పథకాలకు చరమగీతం పలకాలి. ప్రజల డబ్బులకు జవాబుదారీగా ఉండాల్సిన పాలకులు తమకు అనుగుణంగా, ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను కొనసాగించడం సరికాదు. నిరుపేదల కడుపు నింపడానికి పంపిణీ చేయాల్సిన రాయితీ బియ్యం యథేచ్ఛగా నల్ల బజారుకు తరలి అక్రమార్కుల జేబులు నింపుతోంది. సిబ్బంది కొరత, కొరవడిన తనిఖీలకు ప్రజల అమాయకత్వం జత కలవడంతో ప్రజా పంపిణీ వ్యవస్థ గాడి తప్పింది. బియ్యం అక్రమ రవాణా చేయడం నిత్యకృత్యంగా మారినా అరికట్టాల్సిన అధికారులు చేష్టలుడిగి ప్రేక్షక పాత్రకు పరిమితమవు తున్నారు. ఈ పథకాన్ని సక్రమంగా అమలు చేస్తే కనీసం ఓ వేయికోట్లు నెలకు ఆదా అవుతాయని ప్రజలు కూడా అంటున్నారు. కొందరు డీలర్లు కార్డులను తమ వద్దే ఉంచుకొని బియ్యాన్ని స్వాహా చేస్తూ రాష్ట్రాలను దాటిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అమాయక ప్రజలు చేసేది లేక ఆవేదన చెందుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆనాటి ముఖ్యంత్రి ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాలకు బియ్యం అందచేయాలన్న లక్ష్యంతో కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని అమలు చేశారు. ఆనాడది సంచలన నిర్ణయంగా నిలిచింది. ఆ తరవాత చంద్రబాబు సిఎం అయ్యాక దానిని ఐదు రూపాయలకు పెంచారు. దీంతో కొంత దుబారా తగ్గిందనే చెప్పాలి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ కిలో రెండు రూపాయలకు చేశారు. ఇలా చేయడం వల్ల కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలు దాగి ఉన్నాయి. దీనిని కిరణ్ కుమార్ రెడ్డి సర్కార్ కిలో రూపాయికే మార్చడం ద్వారా దుబారాకు తెరలేపారు. కిలో రూపాయికి బియ్యం ఇవ్వడం వల్ల ఏదో ఘనకార్యం చేశామని గొప్పగా ప్రకటించుకున్నారు. తెలంగాణలో మరో అడుగు ముందుకేసి ఇప్పుడు సన్నబియ్యం సరఫరా చేసి గొప్పలు చెప్పుకుంటున్నారు. పేదవారి ఇంట్లో సన్నబియ్యంతో భోజనం చేశామని మంత్రులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్పలు చెబుతున్నారు. రూపాయికి కూడా లభించని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాన్నికొనసాగించడం ఆర్థిక భారం తప్ప మరోటి కాదు. చంద్రబాబు మరో అడుగు ముందుకు వేసి దీనిని కూడా నగదు బదిలీగా మార్చాలని చూస్తున్నారు. అంటే నేరుగా డబ్బులు పందేరం చేయడమన్న మాట. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి ఉండదు. ఓట్ల కోసం ఎంతకైనా తెగిస్తారనడానికి ఈ ఒక్క పథకం చాలు. ఆర్థిక మందగమనం నేపథ్యంలో అనేక పథకాలను సమీక్షించాల్సి ఉంది. ఆదాయాలు తెచ్చే శాఖలపై కాదు..ఆదాయాలు పోతున్న శాఖలపైనా సమీక్షించాలి. కిలో బియ్యం పథకంతో పాటు, పేదలకు ఇస్తున్న పెన్షన్లు తదితర పథకాలను కూడా సమీక్షించాలి. ఖచ్చితంగా నిరుపేదలకే పథకాలు అమలయ్యేలా చూడాలి.

# పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంతిల్లు

## విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేటలో రెండో విడత క్రింద 561 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వు ప్రతులను విప్, కలెక్టర్ తో కలిసి పంపిణీ చేశారు. తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశామని తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని పిలుపునిచ్చారు. మండలంలోని బ్రిడ్జిలు త్వరితగతిన పూర్తి చేయిస్తామని, మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ మండలంలో 561 మంది లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేశామని, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని, 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు.

**ఎవరైనా డబ్బులు అడిగితే ఫోన్ చేయండిలి**

ప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే స్వయంగా ఫోన్ చేయాలని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని , నిర్మాణానికి అవసరమైన ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ఒక్కో దశలో అవసరమైన ఇసుక కోసం సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి తమ తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని, రవాణా ఛార్జీలు చెల్లించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, పిడి హౌసింగ్ శంకర్, సంబంధిత అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## - సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నవీన్ మిట్టల్ మాట్లాడుతూ మే 25న ఆదివారం నాడు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లాలో నోడల్ అధికారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ఉదయం 8 గంటల వరకు జవాబు పత్రాలను, 9.20 గంటల వరకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరిగ్గా సీల్ చేసి జేఎన్టియూహెచ్ కు అందించాలని, ఉపయోగించని జవాబు పత్రాలను కూడా తప్పనిసరిగా పరీక్ష కేంద్రాల నుంచి సేకరించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీటింగ్ అరేంజ్మెంట్స్ పక్కాగా ఉండాలని, అభ్యర్థులకు అవసరమైన త్రాగు నీరు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు .పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మేర ఇన్విజిలేటర్ నియమించాలని, అభ్యర్థులు ఏ విధమైన ఎలక్ట్రానిక్ మరియు వాచీలు తీసుకురావద్దని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్ల తో మెడికల్ టీం ఏర్పాటు చేయాలని, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల రూట్ లలో బస్సు నడపాలని అన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టూ పక్కల జిరాక్స్ షాపులు మూసి వేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు. సమావేశంలో సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు, గీత నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారద కలెక్టరేట్ ఏ.ఓ.రామిరెడ్డి పాల్గొన్నారు.



# ప్రతి కాలనీ లో ప్రతి రోజు ఫాగింగ్ చేయాలి

## - కార్పొరేటర్ పుష్పానగేష్

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

శుక్రవారం సాయంత్రం రామచంద్రాపురం డివిజన్ రామచంద్రారెడ్డి నగర్ కాలనీ లో జిహెచ్ఎంసి ఎంటమాలజీ డిపార్ట్మెంట్ ద్వారా డెంగ్యు వ్యాధి విజ్రుమ్ భించకుండా తగిన చెర్యలో భాగంగా ఫాగింగ్ యాక్టివిటీస్(దోమల పొగ) ను ప్రారంభించిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేష్ ప్రతి రోజు రామచంద్రాపురం డివిజన్లో ఉన్న ప్రతి కాలనీ లో ప్రతి బస్తీ లో తప్పకుండా దోమల పొగ కొట్టాలని ఎంటమాలజీ ఏఈ తిరుపతయ్య ను కార్పొరేటర్ ఆదేశించారు కార్పొరేటర్ తో సూపర్వైజర్ ఎజాజ్ గడ్డం నర్సింగ్ రావు గడ్డం రామకృష్ణ నాగరాజు సురేందర్ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా టీ పి సీ సీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

## - అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన

## - మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్

**సమయజ్యోతి న్యూస్ మే 24 బజార్ హత్నూర్ బోథ్**

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర రథసారథి, జనహృదయనేత ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను బోథ్ నియోజకవర్గ కేంద్రం లో నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి ల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.మొదటగా కేక్ కట్ చేసి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అభిమాన నాయకుని జన్మదినాన్ని పురస్కరించుకొని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ నిత్యం ప్రజలలో ఉంటూ పార్టీకోసం అహర్నిశలు కష్టపడే నాయకులు అని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో నమ్మకం తో బీసీ వర్గానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ కు పీసీసీ బాధ్యతలు అప్పగించిన తరువాత బీసీ లలో పార్టీ పై నమ్మకం పెరిగిందని కచ్చితంగా ఆయన ఆధ్వర్యంలో లోకల్ ఎలక్షన్ లో అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ శ్రేణులు అన్ని చోట్లా గెలుస్తారని అన్నారు. రానున్న రోజుల్లో ఆయన మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థించ్చారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పసుల చంటి, ఆడే వసంత్, పోతారెడ్డి, రాజు రెడ్డి, మహమ్మద్, ఉమేష్, అబ్రార్, భోజన్న, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.




# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల స్లాబ్ పెచ్చులూడి బాలికకు గాయాలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలో కెసిఆర్ కాలనీ డబుల్ బెడ్ ఇండ్ల భవనంలో మోహన్ నివాసం ఉంటున్న టూబిహెచ్కె లో స్లాబ్ పెచ్చు ఊడి పడి, మోహన్ కూతురు ఏడేళ్ల ప్రీతిక గాయపడింది. ఈ ఘటనతో టు బిహెచ్కె భవనాల నిర్మాణంలో నాణ్యత లోపాలు బయటపడడం చర్చనీయాంశంగా మారింది.







# గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

## వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ వెల్లడి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**



గ్రామ పాలన అధికారుల రాత పరీక్షను ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఆదివారం ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.30 వరకు కొనసాగనున్న రాత పరీక్షకు జిల్లాలో 331 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని అన్నారు. గ్రామ పాలన అధికారుల రాత పరీక్ష నిర్వహణ ఏర్పాట్ల విషయమై శనివారం హైదరాబాద్ నుండి సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జీ.పీ.ఓ పరీక్ష నిర్వహణ కోసం జిల్లాలో చేపట్టిన ఏర్పాట్ల గురించి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కమిషనర్ దృష్టికి తెచ్చారు. 331 మంది అభ్యర్థులు హాజరు కానున్న నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఒక్కో గదిలో 32 మంది అభ్యర్థుల చొప్పున మొత్తం 11 గదులలో పరీక్ష నిర్వహించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టామని అన్నారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, తగిన పోలీసు బందోబస్తుకు ఆదేశించామన్నారు. అదేవిధంగా ఏఎన్ఎం, ఆశా వర్కర్ ఉండేలా చర్యలు తీసుకున్నామని, పరీక్ష సమయానికి అనుగుణంగా ప్రత్యేక బస్సులు నడిపేలా ఆర్టీసీ అధికారులకు సూచనలు చేశామన్నారు. నియమ నిబంధనలను తు.చ తప్పక పాటిస్తూ, ప్రశ్న పత్రాల బండిల్స్ తెరిచేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. పరీక్ష సామాగ్రిని సకాలంలో కేంద్రానికి చేరవేస్తూ, పరీక్ష ముగిసిన మీదట సీల్ చేసిన ఆన్సర్ షీట్ బండిళ్లను మూల్యాంకన కేంద్రానికి పంపించేలా తగిన ఏర్పాట్లు చేశామని అన్నారు. పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, సరిపడా ఫర్నిచర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా ఇన్విజిలేటర్ లతో పాటు ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించామని అన్నారు. నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, ఆలస్యంగా వచ్చే వారిని లోనికి అనుమతించబోమని అభ్యర్థులకు ఇప్పటికే సూచించామని తెలిపారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, ఎలాంటి లోటుపాట్లకు, గందరగోళానికి తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా రాత పరీక్ష నిర్వహించాలని సూచించారు. దివ్యాంగ అభ్యర్థులు పరీక్ష రాసేందుకు సహకరించే స్క్రైబ్ లు పదవ తరగతి లోపు విద్యార్హత కలిగి ఉండాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, జీ.జీ కళాశాల ప్రిన్సిపాల్ రామ్ మోహన్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, తహసిల్దార్ బాలరాజు, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలల రేషన్ కోటా ఒకేసారి పంపిణీ

## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా వచ్చే మూడు మాసాలకు సంబంధించిన రేషన్ కోటాను ఒకేసారి పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన బియ్యం కోటాను రేషన్ దుకాణాల ద్వారా రేషన్ కార్డులు కలిగిన వారు ఒకేసారి పొందవచ్చని అన్నారు. ఈ మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, చౌక ధరల దుకాణ డీలర్లు మూడు మసాల కోటాను దిగుమతి చేసుకుని వినియోగదారులకు సకాలంలో బియ్యం కోటా పంపిణీ చేయాలని సూచించారు. జూన్ 01 నుండి 30వ తేదీ లోపు పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. బియ్యం పంపిణీలో అవకతవకలు, అలసత్వానికి తావిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వానాకాలం సీజన్‌లో సంభవించే వర్షాలు, వరదలు, నిల్వ సమస్యలు తదితర ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా రేషన్ దుకాణాలకు సకాలంలో బియ్యం నిల్వలు చేరుకునేలా, కార్డు హోల్డర్లకు వారి కోటా మేరకు ఏకకాలంలో మూడు నెలల పంపిణీ జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ షాపులకు సరుకులు సక్రమంగా తరలించేలా, బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా



# రుద్రంగి మండలంలో 243 మందికి ఇందిరమ్మ ఇండ్ల ఉత్తర్వులు పంపిణీ చేసిన

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు

**సమయజ్యోతి రుద్రంగి**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో శనివారం రోజున ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారు 243 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు అందజేశారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశామని తెలిపారు. నియోజకవర్గం లో మొత్తం 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని అన్నారు. మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని,400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని అన్నారు ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని , నిర్మాణానికి అవసరమైన ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ఒక్కో దశలో అవసరమైన ఇసుక కోసం సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి తమ తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచిత ఇస్తుందని వెల్లడించారు



30 రోజుల లోగా నిర్మాణ పనులను లబ్ధిదారులు ప్రారంభించని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిలకల తిరుపతి మాజీ సర్పంచ్ తరి ప్రభలత మనోహర్ జెడ్పిటిసి మాజీ గట్ల మీనయ్య ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎరం గంగా నరసయ్య బిసి సెల్ మండల అధ్యక్షులు గండి నారాయణ గ్రామ శాఖ అధ్యక్షులు సామ మోహన్ రెడ్డి అక్కనపల్లి శ్రీనివాస్ దయ్యాల శ్రీనివాస్ ఎమ్మార్వో పుష్పలత ఎంపీడీవో నటరాజ్ పంచాయతీ కార్యదర్శి రాందాస్ అధికారులు కాంగ్రెస్ నాయకులు

ఈ ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు నాయకులు పాల్గొన్నారు

# రెండవ రోజు కొనసాగిన ధ్రువపత్రాల పరిశీలన

## - మండల వ్యాప్తంగా 2644 మంది రాజీవ్ యువ వికాసం అర్జీదారులు హాజరు ఎంపీడీఓ మధుసూదన్

**చిగురుమామిడి మే 24 సమయజ్యోతి**

రాజీవ్ యువ వికాసంకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ధ్రువ పత్రాలు శనివారం మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్ లో రైతు వేదికలో కొనసాగించారు.రెండవ రోజు గాగిరెడ్డిపల్లె చిన్న ముల్కనూర్ కొండాపూర్ రామంచతో 10 గ్రామాల నిరుద్యోగ అర్జీదారులు పథకానికి సంభందించిన ధ్రువ పత్రాలు తీసుకొని రాగ ఎంపీడీఓ మధుసూదన్, కార్యాలయం సూపరిండెంట్ ఖాజా మొయినొద్దీన్, జూనియర్ అసిస్టెంట్ స్వరూప రాణి,తో పాటు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు కలిసి వెరిఫికేషన్ చేశారు.శనివారం సాయంత్రం వరకు పరిశీలన చేశారు. ఈ సందర్బంగా రెండు రోజుల్లో కలిపి 17 గ్రామాల నుండి 2644 మంది దరఖాస్తుదారుల ధ్రువ పత్రాలు వెరిఫికేషన్ చేసినట్లు ఎంపీడీవో మధుసూదన్ తెలిపారు.







# ఉపాధ్యాయుల ఎఫ్ ఎల్ యన్ ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి ఐదు రోజుల శిక్షణ పూర్తి

## మండల విద్యాధికారి బషీర్ అహ్మద్

**అచ్చంపేట.మే 24.సమయజ్యోతి**

మండల స్థాయి ప్రాథమిక ఉపాధ్యాయుల ఎఫ్ ఎల్ యన్ ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి )ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం తేదీ 20-5-2025 నుండి 24/05/2025వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగాల లో నిర్వహించడం జరిగింది. ప్రాథమిక స్థాయిలో తెలుగు గణితము పరిసరాల విజ్ఞానం మరియు ఆంగ్లము అన్ని సబ్జెక్టుల యందు నూతన విధానంలో బోధనా మెలకువలను ఉపాధ్యాయులు ట్రైనింగ్ లో నేర్చుకోవడం జరిగింది. నేటితో ఈ శిక్షణ ముగింపు జరిగిన సందర్భంగా మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ మాట్లాడుతూ నూతన విధానాలను అన్ని పాఠశాలలో అమలుపరిచి ఇంగ్లీష్ మీడియం ను బలోపేతం చేయాలని సూచించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆర్పీలుగా వ్యవహరించిన వారిని ఉపాధ్యాయులు అందరూ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్పిలు బాలు అజయ్ ,జ్యోతి వెంకటేష్, ఆజాజ్ ,శ్రీను, సౌజన్య భీమమ్మ మరియు మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.




# మహారాష్ట్రలో బంధువుల పెళ్లికి హాజరైన సుగుణక్క సోషల్ మీడియా కోఆర్డినేటర్ సంతోష్ జాదవ్

**జన్నారం 24 మే సమయజ్యోతి**

మహారాష్ట్రలోని యావత్మాల్ జిల్లా ఉమరకెడ్ తాలూక కారకెడ్ గ్రామంలో తన బంధువుల వివాహ వేడుకకు ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క సోషల్ మీడియా కోఆర్డినేటర్ సంతోష్ జాదవ్ హాజరయ్యారు.కుటుంబ సభ్యులతో కలిసి నూతన వధూవరులు ఓంకార్-పూజ లను ఆశీర్వదించి కానుకలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భారత భవిష్యత్తుకు ప్రాథమిక విద్యే పునాది

## : మండల విద్యాధికారి జి. వెంకట్



**ఖమ్మం, మే 24, 2025:సమయజ్యోతి**

“దేశ అభివృద్ధికి బలమైన పునాదిగా నిలిచే అంశం ప్రాథమిక విద్యే. దానికి గట్టి బేస్ వేసినప్పుడే భవిష్యత్తు బాగుంటుంది” అని మండల విద్యాశాఖాధికారి మరియు కోర్స్ డైరెక్టర్ జి. వెంకట్ పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని ఎన్ఎస్ కెనాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కామేపల్లి మండల ఉపాధ్యాయులకు నిర్వహించిన ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం ముగింపు వేడుకలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఆయన పిలుపు ఇచ్చారు %-% “రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు పూర్తిగా వినియోగించుకోవాలి. బోధన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు శ్రద్ధ తీసుకోవాలి” అని పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి గురించి తల్లిదండ్రులకు తెలియజేయాలని, ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి ప్రాథమిక విద్యను సమర్థంగా అందించాలని సూచించారు. కొత్త విద్యా సంవత్సరంలో ప్రతి పాఠశాలలో వినూత్న మార్పుల కోసం ఉపాధ్యాయుల సహకారం అవసరమని పేర్కొన్నారు.

**ఉపాధ్యాయ శిక్షణకు రాష్ట్ర స్థాయిలో మద్దతు**

ఈ కార్యక్రమంలో టీఎస్‌పిటిఏ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ షౌకత్ అలీ ప్రసంగిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ నైపుణ్యాల అభివృద్ధికి చేస్తున్న శిక్షణా కార్యక్రమాలను ప్రశంసించారు. కానీ శిక్షణతోపాటు ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల కొరతలను కూడా ప్రభుత్వం పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. “ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ముగ్గురు ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకోవాలి. సంక్షేమ పథకాలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకే వర్తింపజేయాలి” అని అన్నారు.

**ఉపాధ్యాయ సంఘాల నాయకులు కలిసి ముందుకు**

ఈ శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎం. రామారావు, శ్వేత నాగు, రాములు, జక్కుల వెంకన్న, దేవ్ సింగ్, యువ కవి పవన్ కుమార్, మండల రిసోర్స్ పర్సన్స్ డివి సత్యం, నల్లమోతు శ్రీను, మురళీధర్ రెడ్డి, జి. సత్యనారాయణ, ఎం. రమేష్, బి. మున్యా, బి. సితారాం, టి. వెంకన్న పాల్గొన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు ఫెరోజ్, యాస శ్రీనివాస్, కె. పుష్ప, ఎం. రత్నకిరణ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో టీఎస్‌పిటిఎ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ షౌకత్ అలీ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించిన సమయంలో, మండల విద్యాశాఖాధికారి జి. వెంకట్ ఇతర నాయకులతో వేదికపై ఉన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రాథమిక విద్యను మెరుగుపరచేందుకు ఉపాధ్యాయులు, అధికారులు, సంఘాల నాయకులు అందరూ కలసి పనిచేసేందుకు నూతన దిశను ఏర్పరిచింది.

# కడపలో మహానాడు ఏర్పాట్లను పర్యవేక్షించిన టిడిపి నేతలు

**కడప, మే 24, 2025:సమయజ్యోతి**

తెలుగుదేశం పార్టీ నిర్వహించే ప్రతిష్టాత్మక మహానాడు ఏర్పాట్లు కడపలో జోరుగా సాగుతున్నాయి. ఈ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు టిడిపి జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ బక్కని నర్సింహులు గారు తెలంగాణ రాష్ట్రానికి చెందిన కీలక నాయకులతో కలిసి ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ గుళ్లపల్లి ఆనంద్, మల్కాజ్గిరి పార్లమెంట్ కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్, మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ రామచంద్ర రావు, భోనగిరి పార్లమెంట్ కన్వీనర్ కృష్ణా చారి, హైదరాబాద్ జనరల్ సెక్రటరీ నల్లెల కిషోర్ బాబు, మాజీ తెలంగాణ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. సమ్మేళనం ఏర్పాట్లను సమీక్షించిన నేతలు మీడియాతో మాట్లాడుతూ, ఈ సంవత్సరం మహానాడు విజయవంతంగా నిర్వహించబడుతుందని, పార్టీ భవిష్యత్తు దిశను ప్రజల ముందుంచే వేదికగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ అన్ని విభాగాల సమన్వయంతో మహానాడు అత్యుత్తమంగా సాగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం జరుగుతున్న మహానాడు తెలుగుదేశం పార్టీకి కీలకంగా నిలుస్తుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి నాయకులు, కార్యకర్తలు ఒక్కచోట చేరి పార్టీ అభివృద్ధి, విధానాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించుకునే వేదిక ఇది.



# విద్యార్థులకు నాన్యమైన విద్య అందించాలి - డీఈఓ రాము

**కోరుట్ల సమయజ్యోతి**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,బాలికల పాఠశాలలో ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణ శిబిరాన్ని జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము సందర్శించి బోధనలో పిల్లలకు మెలకువలు నేర్పి పాఠశాలలో ప్రవేశాలు పెంచాలని, పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని, తల్లి దండ్రుల సమాజ భాగస్వామ్యంతో విద్యార్థుల ప్రతిభా పాటవాలను వెలికి తీసి ఫలితాలలో జగిత్యాల జిల్లాని అన్ని విధాల అగ్ర స్థానంలో ఉంచాలని మార్గ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశమ్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణ మోహన్ రావు, రిసోర్స్ పర్సన్లు అందె శివప్రసాద్, మాసం చిరంజీవి, కోసరి శేఖర్,గంగుల రణధీర్ అన్నం మహేష్,సిరిపురం శ్రీనివాస్, సిరిపురం రాజేష్ ,అంకం దామోదర్ మరియు సీఆర్పీ లు గంగాధర్ సత్యనారాయణ పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి ఎంఈఓ పిలుపు

**పెద్ద కొత్తపల్లి ,మే 24.సమయజ్యోతి**

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్క టీచర్ కృషి చేయాలని మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. పెద్దకొత్తపల్లి జెడ్పీ హై స్కూల్ లో ఐదు రోజులుగా ఎస్జీటీ,ఎల్ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ శిక్షణా కార్యక్రమం శనివారం విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఎంఈఓ,కోర్సు డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. తెలుగు, ఇంగ్లీష్, గణితం పరిసరాల విజ్ఞానం విషయాలపై శిక్షణ ఇచ్చారు.

ఆర్పీలుగా సాయి ప్రకాష్ రెడ్డి, ప్రమీల, ఇంగ్లీష్ కు శివ, లోకేశ్వరి, గణితంకు లక్ష్మీపతి, భారతి, పరిసరాల విజ్ఞానానికి మహేష్ బాబు, సువర్ణలు శిక్షణ ఇచ్చారు. ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శిక్షణ ద్వారా వృత్తి నైపుణ్యాన్ని మెరుగు పర్చుకుని ఈ విద్యా సంవత్సరం నుండి పాఠశాలల్లో ఇంప్లిమెంట్ చేసి విద్యార్థుల అభ్యున్నతికి అంకిత భావంతో పని చేయాలని సూచించారు. శిక్షణ ముగింపుతో ఉపాధ్యాయినీలు,ఉపాధ్యాయులు అందరూ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ విక్టరీ చూపారు. అనంతరం ఉపాధ్యాయినిలు పాఠశాల ఆవరణలో ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు.

# బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కేటీఆర్ ని కలిసిన

## - తెలంగాణ ఉద్యమకారులు మాజీ జెడ్పిటిసి డాక్టర్ డ్యాప విజితా రెడ్డి

**కల్వకుర్తి మే 24 సమయజ్యోతి**

వెల్దండ మండలం మాజీ జెడ్పిటిసి డాక్టర్ ద్యాప విజిత రెడ్డి తెలంగాణ భవన్లో మాజీ మంత్రివర్యులు కేటీఆర్ ని మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎలక్షన్లో సిద్ధంగా ఉండాలని అని తెలిపారు



# మలక్ పేట్ కంటెస్టర్ ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు

## - టీం రేవంత్ రెడ్డి సభ్యులు ఎండి అబ్బాస్

**ఇబ్రహీంపట్నం, 24 మే సమయజ్యోతి**

రంగారెడ్డి జిల్లా, మలక్ పేట్ కంటెస్టర్ ఎమ్మెల్యే షేక్ అక్బర్ ఈరోజు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ టీం రేవంత్ రెడ్డి సభ్యులు ఎండి అబ్బాస్ మలక్ పేట్ కంటెస్టర్ ఎమ్మెల్యే షేక్ అక్బర్ కి ప్రత్యేకంగా పుష్పగుచ్చాన్ని అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీం రేవంత్ రెడ్డి సభ్యులు ఎండి అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.



## సరిహద్దులు దాటుతున్న సన్నబియ్యం

### ఆదాయ వనరుగా రూపాయి కిలో పథకం

### విషయం తెలిసినా పట్టించుకోని అధికారగణం

**నిజామాబాద్,మే24(సమయజ్యోతి):**

బియ్యం పథకంపై ఆజమాయిషీ లేకపోవడం వల్ల చౌక బియ్యాన్ని తినడానికి బదులు అమ్ముకోవడానకే ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఇది కొందరికి వనరుగా, మరికొందరికి ఆదాయ వనరుగా మారింది. ఈ బియ్యంతో హోటళ్లలో టిఫిన్లు తయారవు తున్నాయి. అలాగే సరిహద్దులు దాటి సన్నబియ్యంగా మారుతున్నాయి. పాలకుల దూరాలోచన లేని కారణంగా ఈ బియ్యం కేవలం వ్యాపార దృక్పథంతో సాగుతున్నాయి. సన్నబియ్యం రూపాయికే వస్తాయా అన్నది ఆలోచించడం లేదు. రాయితీ బియ్యం అక్రమ రవాణాను కొందరు వృత్తిగా మార్చుకున్నారు. తెలంగాణ జిల్లాలకు మహారాష్ట్ర అతి సమీపంలో ఉండటం, అక్కడ బియ్యం ధర అధికంగా ఉండటంతో పేదల ఆకలి తీర్చాల్సిన రాయితీ బియ్యాన్ని అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. రైళ్లలో అక్రమ రవాణా జరుగుతున్నా, బియ్యాన్ని పోలీసులు పట్టుకోవడం నిత్యం జరుగుతున్నా అవకతవకలకు అడ్డుకట్ట పడడం లేదు. దీనిపై సమీక్షించి కఠినంగా వ్యవహరించడంతో పాటు కిలో రూపాయిని కనీసం ఐదు రూపాయలకు పెంచాల్సిన అవసరం ఉంది. ఈ మొత్తాన్ని రైతుల కు మద్దతు ధరలకు కేటాయిస్తే మరీ మంచిది. వేలకోట్లు దండగమారి పథకానికి ఖర్చు చేస్తున్నారు. ఎపి విడిపోయిన తరవాత కూడా ఇంకా ఈ పథకాన్ని అమలు చేస్తున్న తీరు కారణంగా అవినీతి పెరిగి పోతోంది. వేలకోట్లు ఈ పథకం కోసం ఖర్చవుతున్నా మళ్లీ సమీక్ష చేయలేక పోతున్నారు. ఎక్కడ ఓట్లు పోతాయో అన్న అభయం వెన్నాడుతున్నట్లుగా ఉంది. రేషన్ కార్డులు తగ్గించడమంటే పేదవారికి బియ్యం దక్కకుండా అడ్డుకోవడం కాదు. రేషన్ బియ్యం తినే ప్రతిఒక్కరికీ బియ్యం అందిస్తాం అంటూ ప్రజలు కట్టే పన్నులకు పాతరేస్తున్నారు. చౌకధరలకు తీసుకుని బయట అమ్ముకునే వారిని గుర్తించి తొలగించడం లేదు. కార్డులు తగ్గించకున్నా అక్రమాలపై దృష్టి పెట్టడం లేదు. పేదలకు బియ్యం అందించాలన్న సదుద్దేశ్యాన్ని ఎవరూ కాదనలేరు. కానీ రూపాయికే ఇవ్వాలనుకోవడం, అలా ఇచ్చిన బియ్యం అక్రమంగా తరలకుండా కఠినంగా చర్య తీసుకోకపోవమే ఆక్షేపణీయం.

## జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్

### ఇద్దరు మావోయిస్టుల మృతి

**రాంచీ,మే24(సమయజ్యోతి):**

జార్ఖండ్‌లోని లటేహర్ జిల్లాలో శనివారం తెల్లవారుజామున జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. శనివారం తెల్లవారుజామున భద్రతా బలగాలు మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ సందర్భంగా మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. మృతి చెందినవారు మావోయిస్టు పార్టీ చీలిక వర్గమైన జార్ఖండ్ జన ముక్తి పరిషత్ చీఫ్ పప్పు లోహరా, ప్రభాత్ గంఝూగా గుర్తించారు. పప్పుపై రూ. 10 లక్షలు, ప్రభాత్‌పై రూ. 5 లక్షల చొప్పున రివార్డు ఉన్నదని పోలీసులు తెలిపారు. అయితే ఈ కాల్పుల్లో మరో వ్యక్తికి గాయలవ్వగా చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో మరో సైనికుడికి కూడా బుల్లెట్ గాయం అయింది. అతన్ని చికిత్స కోసం రాంచీలోని ఆసుపత్రికి తరలించారు. కాగా, ఈ ఆపరేషన్ మొత్తం జార్ఖండ్ డిజిపి అనురాగ్ గుప్తా మార్గదర్శకత్వంలో జరిగింది.

## చిత్తవుతున్న ధాన్యం రైతులు

### దిక్కులేక దళారులను ఆశ్రయిస్తున్న రైతన్న

**ఆదిలాబాద్,మే24(సమయజ్యోతి):**


ఎన్నిచర్యలు తీసుకున్నా,అధికారులు పర్యవేక్షిస్తున్నా రైతుకు దళారుల బెడద తప్పడం లేదు. గత్యంతరం లేని రైతులు మధ్య దళారులకే విక్రయిస్తున్నారు. ధాన్యం అమ్మకాల్లో రైతులు ఏటా సమస్యలు ఎదుర్కొంటున్నా వారిని పట్టించుకోవడం లేదు. అకాల వర్షాలతో పంట దెబ్బతిని దిగుబడి తగ్గిందని ఓ వైపు ఆందోళన చెందుతుంటే మరోవైపు పంట కొనుగోళ్లు లేక కలవరపడుతున్నాడు. నిబంధనల పేరిట ప్రభుత్వరంగ సంస్థలు ఇబ్బంది పెడుతుంటే.. దళారులు ధర తగ్గించి పంట కొనుగోలు చేస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో జిల్లాల్లో దళారులది ఆడిందే ఆటగా మారింది. మొదట్లో పంట బాగానే ఉన్నా అకాల వర్షాల వల్ల పంట కొంత దెబ్బతింది. కొనుగోలులో అవకతవకలు జరుగకుండా ఉండాలనే ఆలోచనతో రైతులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులను కూడా జారీ చేశారు. మధ్య దళారులు రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముకోకుండా ఉండాలనే ఆలోచనతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయినా తేమశాతం పేరుతో తరుగు తీస్తున్నారు. అయితే అధికారులు నిబంధనలు పెట్టడంతో ఇప్పుడు పల్లెల్లోకి దళారులు వచ్చి నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. ఇందులో కూడా కొందరు తూకంలో మోసానికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పల్లెల్లో ఇలా ఏ గ్రామానికి వెళ్లినా మధ్య దళారులు ఇలా రైతుల ఇంటికి వెళ్లి తక్కువ ధరకే నేరుగాకొనుగోలు చేస్తున్నారు. ఇదంతా జరుగుతున్నా వ్యవసాయాధికారులుగానీ, మార్కెటింగ్ అధికారులుగానీ పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.

## పెరిగిన ధాన్యం దిగుబడులు

### మద్దతు ధరలకు కొనుగోళ్లు

**భద్రాద్రి కొత్తగూడెం,మే24(సమయజ్యోతి):**

గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ధాన్యం దిగుబడి కూడా ఎక్కువగా పెరిగిందని అధికారులు అంటున్నారు. దీనికి తోడు ధాన్యం మద్దతు ధర కూడా పెరిగినందున రైతులు ఎక్కువ శాతం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే విక్రయాలు జరిపే అవకాశాలు ఉన్నాయి. దళారుల ప్రమేయం లేకుండా రైతులకు అన్ని సౌర్యాలు కల్పించారు. ధాన్యాన్ని అధికారులు కొనుగోలు చేసి రైతులకు సకాలంలో వారి ఖాతాల్లో సొమ్ములను జమ చేశారు. రైతు పండించిన పంటకు ప్రభుత్వం మద్దతుధర ఇచ్చిన కొను గోలు చేస్తోంది. అంచనాల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రైతులకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. జీసీసీ,ఐకేపీ, కోపరేటివ్ సొసైటీల ద్వారా ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా అందుబాటులోకి గన్నీ బ్యాగ్‌లను కూడా ఉంచారు. రైతులు విక్రయానికి తీసుకు వచ్చిన ధాన్యానికి వెంటనే పేమెంట్లు చేసేవిధంగా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేస్తామని అధికారులు అన్నారు. రెండు లక్షల 30 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని నిర్ణ యించారు. ఇంకా కొన్ని ప్రాంతాల నుంచి ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంది. ప్రాజెక్టుల కింద వరి కోతలు జరగనందున చాలా ధాన్యం పొలాల్లోనే ఉండిపోయింది.



## నిర్వాహకులపై మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగి అసంతృప్తి

### నిర్వాహకులు వేశ్యలాగా చూశారంటూ ఇంటర్వ్యూ

**హైదరాబాద్,మే24(సమయజ్యోతి):**

అందాల పోటీల నిర్వాహకులపై అసంతృప్తితో మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగి ఈ పోటీల నుంచి తప్పుకున్నట్లు- తెలిసింది. ఆమె హైదరాబాద్‌ను వీడి ఇంగ్లండ్‌కు వెళ్లిపోయినట్లు- సమాచారం. వ్యక్తిగత కారణాలతోనే పోటీల నుంచి తప్పుకున్నట్లు నిర్వాహకులకు చెప్పినట్లు తెలుస్తోంది.అయితే, పోటీ-ల నుంచి తప్పుకున్న తర్వాత 'ది సన్' న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ పోటీ నిర్వాహకులపై తీవ్ర ఆరోపణలు చేసినట్లు తెలిసింది. పోటీ నిర్వాహకులు తనను ఓ వేశ్యగా చూస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేసింది. అంతేకాదు తనతో కొందరు అగౌరవంగా ప్రవర్తించారని చెప్పుకొచ్చింది. వినోదం కోసం మమ్మల్ని వీధుల్లో తిప్పారని ఆవేదన వ్యక్తం చేసింది. తనకు చాలా అసౌకర్యంగా అనిపించిందని చెప్పుకొచ్చింది. అందుకే మనస్తాపంతో పోటీల నుంచి తప్పుకున్నట్లు తన గోడును వెల్లబోసుకుంది. సమాజంలో మార్పు తీసుకురావడానికి, యువతలో స్ఫూర్తి నింపేందుకు నేను అక్కడికి వెళ్లాను. అయితే, అక్కడ పరిస్థితులు వేరు. కొందరిని సంతృప్తి పరిచేందుకు కోతుల్లా ప్రదర్శన ఇచ్చేందుకు మేం అక్కడున్నాం. అలాంటి పరిస్థితుల్లో ఉండాల్సి వస్తుందని నేను కలలో కూడా ఊహించుకోలేదు. చాలా అగౌరవంగా అనిపించింది. మనల్ని అక్కడ ఎంత తక్కువగా చూస్తున్నారో అర్థమైంది' అని ది సన్‌తో మిల్లా తన ఆవేదనను చెప్పుకుంది. ప్రస్తుతం ఆమె కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్‌కు ఈనెల 31న హైటెక్స్‌లో గ్రాండ్ ఫినాలే పోటీ ఉండనున్నది. ఇప్పటికే జరిగిన పోటీల్లో ఖండాల వారీగా 24 మంది విజేతలను ఎంపిక చేశారు. అందులో ఇండియా నుంచి నందిని గుప్తా ఉన్న విషయం తెలిసిందే. ఫైనల్ రౌండ్‌లో ప్రపంచ సుందరి ఎవరో తేలనున్నది.

## మరో 800 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించండి

### కుమారస్వామికి సిఎం రేవంత్ వినతి



**న్యూఢిల్లీ,మే24(సమయజ్యోతి):**

హైదరాబాద్‌కు మరో 800 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించాలని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం భేటీ అయ్యారు. ఇటీ-వల హైదరాబాద్‌కు 2000 ఈవీ బస్సులు కేటాయించారని, ప్రస్తుత నగర అవసరాలను దృష్టిలో పెట్టుకొని పీఎం-ఈ డ్రైవ్ పథకం కింద అదనంగా 800 బస్సులు కేటాయించాలని కోరారు. ఆర్టీసీ డ్రైవర్లు, మెకానిక్‌లు బస్సు నిర్వహణ చూసేలా హైబ్రిడ్ జీసీసీ మోడల్‌ను పరిగణనలోకి తీసుకోవాలని కేంద్ర మంత్రికి సీఎం సూచించారు. తెలంగాణ ఆర్టీసీ డీజిల్ బస్సుకు రెట్రోఫి-÷-టటె-డ్ చేపట్టగా అది సఫలమైందని, ఆ బస్సు నగరంలో రాకపోకలు సాగిస్తోందని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సులకు రెట్రో ఫిట్‌మెంట్ అవకాశం కల్పించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

## మెట్రో మలిదశకు అనుమతులు ఇవ్వండి

### ఆర్ఆర్ఆర్ కు ఆర్థిక అనుమతులు మంజూరు చేయండి

### ప్రధానిని ప్రత్యేకంగా కోరిన సిఎం రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ,మే24(సమయజ్యోతి):**

నీతి ఆయోగ్ భేటీలో ప్రధాని నరేంద్రమోదీతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడారు. హైదరాబాద్ మెట్రోకు త్వరగా అనుమతులు ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. మెట్రోకు త్వరగా అనుమతి ఇచ్చేలా పట్టణాభివృద్ధిశాఖను ఆదేశించాలని కోరారు. ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగానికి, దక్షిణ భాగానికి ఒకేసారి ఆర్థిక, మంత్రివర్గ అనుమతులు ఇవ్వాలని కోరారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం భూసేకరణకు 50శాతం ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు సిద్ధమని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా గ్రీన్‌ఫీల్డ్ రైల్వే లైన్ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ సమీపంలో డ్రై పోర్టు ఏర్పాటు-చేస్తామని, ఈ డ్రైపోర్టును మచిలీపట్నం పోర్టుకు అనుసంధానానికి గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు, గ్రీన్‌ఫీల్డ్ రైల్వేలైన్ ఏర్పాటు- చేయాలని ప్రధానిని కోరారు.

## అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య

**బాపట్ల,మే24(సమయజ్యోతి):**

అప్పుల బాధ తట్టుకోలేక కౌలు రైతు పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన శుక్రవారం రాత్రి పంగులూరు మండలం జనకవరం గ్రామంలో జరిగింది. బాపట్ల జిల్లా జనకవరం గ్రామానికి చెందిన తల్లపనేని శ్రీనాథ్(37) కరోనాకు ముందు వరకు బళ్లారిలో కౌలు వ్యవసాయం చేశాడు. అక్కడ అప్పుల పాలై వ్యవసాయాన్ని ముందుకు సాగించలేక కరోనా సమయంలో స్వగ్రామమైన జనకవరం వచ్చాడు. అనంతరం గత ఐదు సంవత్సరాల నుండి స్థానికంగా కనకవరంలోనే ఉంటూ, కౌలు వ్యవసాయం చేస్తూ ఈ సంవత్సరం కూడా ఏడు ఎకరాలు కౌలు భూమి తీసుకొని అందులో నల్ల బర్లి, జూటు-, శనగ పంటలను సాగు చేశాడు. ఈ మూడు పంటలు సరైన దిగుబడి రాక వచ్చిన కాస్త కూడా ఇంతవరకు అమ్ముడుపోక అప్పుల పాలయ్యాడు. 30 లక్షలు వరకు అప్పుల పాలైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పుల బాధ భరించలేక ఇటీవల తనకున్న రెండు ఎకరాల 14 సెంట్లు- భూమిని కూడా అమ్మేసినట్టు చెప్పారు. గ్రామంలో సొంత ఇల్లు కూడా లేదు. ఒకవైపు పండించిన పంట అమ్ముడు పోక, అప్పుల బాధను తట్టుకోలేక రాత్రి పొలం వెళ్లిన శ్రీనాథ్ అక్కడే పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మరణించిన శ్రీనాథ్ కు భార్య వందన, తొమ్మిది సంవత్సరాల కుమార్తె, ఆరు సంవత్సరాల కుమారుడు ఉన్నారు.

## కాళేశ్వరం పుష్కరాలకు పోటెత్తిన భక్తులు

**కాళేశ్వరం,మే24(సమయజ్యోతి):**

సరస్వతి పుష్కరాలకు గడవువు దగ్గర పడడంతో పుణ్యస్నానాల కోసం జనం పోటెత్తారు. దీంతో శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని మద్దుపల్లి- కాళేశ్వరం మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. కాళేశ్వరానికి సమీపంలో 8 కి.మీ మేర వాహనాలు స్తంభించాయి. 4గంటలుగా ట్రాఫిక్ జామ్ కావడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తాగునీరు సౌకర్యం లేక అవస్థలు పడ్డారు. ట్రాఫిక్‌లో స్తంభించడంతో కొంతమంది ప్రయాణికులు కాలినడకన పుష్కర ఘాట్లకు చేరుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. ట్రాఫక్‌ను కంట్రోల్ చేసారు. ఇరువైపులా వాహనాల రాకపోకలను క్రమబద్దీకరించారు. దీంతో మెల్లగా వాహనాలు ముందుకు సాగాయి. శని వారం కావడంతో భక్తుల రాక పెరిగింది. ఆదివారం కూడా ఇలాగే ఉంటుందని అంటున్నారు.

## యాదాద్రిలో భక్తుల రద్దీ

### దర్శనాలకు గంటల సమయం

**యాదగిరిగుట్ట,మే24(సమయజ్యోతి):**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట ఆలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. శనివారం కావడంతో భారీగా తరలివచ్చారు. దీంతో క్యూలైన్లు నిండిపోయాయి. కొండ కింద ఆధ్యాత్మిక వాడలోని రహదారులు, పార్కింగ్ ప్రాంతం, వ్రత మండపం, పుష్కరిణి ప్రాంగణం, మండపాలు కిక్కిరిశాయి. రద్దీ అధికంగా ఉండటంతో కొండపైకి వాహనాలను వెసులుబాటును బట్టి అనుమతిస్తున్నారు. వేసవి సెలవులు కావడంతో స్వామివారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ధర్మ దర్శనానికి 3గంటలు, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 2గంటల సమయం పట్టింది. వివిధ ఆర్జిత పూజల్లో పాల్గొని, స్వామివారిని దర్శించుకొని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కింద ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా పోలీసులు ట్రాఫజక్ క్రమబద్దీకరణ చేశారు.

# వర్షాలకు కొట్టుకు పోయిన తాత్కాలిక వంతెన

## వంతనపై వెళుతున్న ఆటో బోల్తా

కొమురం భీం,మే24(సమయజ్యోతి):

రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు ప్రజల్ని ఇబ్బంది పెడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ధాన్యం తడిసి రైతులు బాధపడుతున్నారు. ఇంకొన్ని ప్రాంతాల్లో వరదలు బీభత్సం సృష్టిస్తున్నయా. తాజాగా కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో వరద కారణంగా తాత్కాలికంగా నిర్మించిన వంతెన కొట్టుకుపోయింది. దీంతో వంతెన నుంచి వెళ్తున్న ఆటో ప్రవాహంలో కొట్టుకుపోయింది. అందులో ముగ్గురు ప్రయాణికులు కొంతదూరం కొట్టుకుపోయి.. అతి కష్టం మీద బయటకు వచ్చి ప్రాణాలు రక్షించుకున్నారు. అనంతరం కొట్టు-కుపోయిన ఆటోను జెసిబి సాయంతో వెలికితీశార. తరాలు గడిచినా.. గుండి బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడం లేదని.. ఇప్పటికైనా నిర్మించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రజా సమస్యలను గాలికొదిలేసిన మోడీ

## ఆపరేషన్ సింధూర్ పేరుతో సరికొత్త నాటకానికి తెర

## సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శలు

గుంటూరు,మే24(సమయజ్యోతి):

నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రైవేట్ సంస్థలను కార్పొరేట్ రంగాలకు ధారాదత్తం చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. గుంటూరులోని ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య మండలి రాష్ట్ర స్థాయి పాటలు, కళారుపాలా శిక్షణా శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ప్రసంగించారు. కమ్యూనిస్టులను, కమ్యూనిస్టు భావాజాలను అంతం చేయాలని చూస్తున్నారని చెప్పారు. బీజేపీ అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రజా సమస్యలను ప్రజలను గాలికి వదిలేశారని ఆరోపించారు. విదేశాలలో ఉన్న 70 లక్షల కోట్లు ఎన్నికలలో గెలవగానే భారత్ కు తెప్పిస్తానని చెప్పి మాట తప్పారన్నారు. ప్రజా సమస్యలు తీర్చకుండా ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడు తున్నారని రామకృష్ణ ఆరోపించారు. పహాల్గాం ఉగ్రదాడిలో 26 మంది టూరిస్టులు చనిపోవడం బాధాకరమన్నారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో సరికొత్త నాటకానికి తెరలేపారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు భయపడి మోడీ యుద్ధాన్ని ఆపేశారన్నారు. బీజేపీ ప్రభుత్వం ఒక నరహంతక పరిపాలన చేస్తుందని విమర్శించారు. విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి ప్రజా సమస్యలపై పోరాటానికి సన్నద్ధం అవుతామని స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్‌ని తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు.

# ఉగ్రకదలికలపై దృష్టిసారించిన ఎన్ఐఏ

## సిరాజ్ చుట్టూ దర్యాప్తును ముమ్మరం

హైదరాబాద్,మే24(సమయజ్యోతి):

ఉగ్రకదలికలపై తీవ్ర దృష్టిసారించిన జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ, హైదరాబాద్‌లో కీలకంగా మకాం వేసిన సిరాజ్ అనే వ్యక్తి చుట్టూ దర్యాప్తును ముమ్మరం చేసింది. గత ఏడు సంవత్సరాలుగా గ్రూప్స్ పరీక్షల శిక్షణ పేరుతో హైదరాబాద్‌లో తిష్ట వేసిన సిరాజ్, పక్కా వ్యూహంతో కార్యకలాపాలను సాగించినట్లు అధికారులు గుర్తించారు. సిరాజ్‌తో కలిసి ఉన్న సమీర్ అనే వ్యక్తి - హైదరాబాద్, విజయనగరం, ఢిల్లీ, బెంగళూరు, ముంబైలో రెక్కీ చేసినట్లు- తెలిసింది. గత సంవత్సరం నవంబరు 22న ముంబయి అంధేరిలో జరిగిన ఓ మత కార్యక్రమానికి సిరాజ్, సమీర్ హాజరైనట్లు- విచారణలో వెల్లడైంది. అందులో అధాన్ ఖురేషి, దిల్వాన్, మొహిసిన్ షేక్, జసీర్ అలియాస్ అమన్, ఫహాద్, అమిర్ అన్సారీ వంటి వ్యక్తులెందరికీ సంబంధించిన సంబంధాలు కూడా వెలుగుచూశాయి.ఒమన్, సౌదీ దేశాల నుంచి సిరాజ్, సమీర్లకు ఆర్థిక సాయం అందినట్లు గుర్తించిన అధికారులు, ఆ ఛానెళ్లపై ప్రత్యేక దృష్టి సారించారు. అలాగే యూపీకి చెందిన బాదర్ అనే వ్యక్తి, ఫర్హాన్ మోయినుద్దీన్ అనే వరంగల్ యువకునితో సిరాజ్ సంబంధాలు ఉన్నట్లు- తెలిసింది. బాదర్‌తో సిగ్నల్ యాప్ ద్వారా కాంటాక్ట్‌లో ఉండటం, ఫర్హాన్ కోసం ప్రత్యేకంగా నాలుగు బృందాల గాలింపు చర్యలు కొనసాగించడం ప్రస్తుతం దర్యాప్తులో కీలకాంశంగా మారింది. సిరాజ్ స్థాపించిన సంస్థలో సభ్యత్వం కలిగి ఉన్న ఇతరులను కూడా గుర్తించే ప్రయత్నంలో ఉన్న ఎన్ఐఏ, దేశీయంగా మరియు అంతర్జాతీయంగా ఉగ్రవాద అనుకూల స్వభావమున్న యువకులతో సంబంధాలను విపులంగా పరిశీలిస్తోంది. సిరాజ్, సమీర్ల ఎ÷-లాన్ ఏమిటన్నదానిపై క్లారిటీ- కోసం అధికారులు మరింత లోతుగా ఆరా తీస్తున్నారు. ఈ విచారణతో పాటు-, ఇతర అనుమానాస్పద చర్యలను పసిగట్టి ముందస్తు చర్యలు తీసుకునే దిశగా భద్రతా సంస్థలు సన్నద్ధమవుతున్నాయి.

# పల్నాడు జిల్లాలో మరోమారు హత్యలు

## ఇద్దరు టిడిపి కార్యకర్తల దారుణ హత్య

## హంతకులు కూడా టిడిపి వారేనని గుర్తింపు

## ఆధిపత్య పోరుతోనే హత్యలు జరిగాయన్న అనుమానం

## హత్యలతో ఉద్రిక్తంగా పల్నాడు ప్రాంతం

## ఘటనా స్థలిని పరిశీలించిన ఎస్పీ శ్రీనివాసరావు

పల్నాడు,మే24(సమయజ్యోతి):

మాచర్ల నియోజకవర్గంలో శనివారం జంట హత్యలు కలకలం రేపాయి. వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన తెలుగుదేశం పార్టీ వర్గీయులు దారుణ హత్యకు గురయ్యారు. బైక్‌పై వెళ్తున్న ఇద్దరిని కారుతో ప్రత్యర్థులు ఢీకొట్టారు. కిందపడిన ఇద్దరిని గొడ్డళ్లతో ప్రత్యర్థులు నరికి చంపారు. మృతులు గుండ్లపాడుకు చెందిన వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావులుగా గుర్తించారు. ఈ ఘటనతో మృతుల కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి. రాజకీయ కక్షలే ఈ హత్యలకు దారితీసినట్లు పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గత జగన్ ప్రభుత్వంలో తోట చంద్రయ్యను వైసీపీ నేతలు నరికి చంపిన విషయం తెలిసిందే. తాజాగా అదే గుండ్లపాడుకు చెందిన ఇద్దరు టీడీపీ వర్గీయులు హత్యకు గురయ్యారు. ఈ విషయం తెలియడంతో జిల్లా ప్రజలు తీవ్రభయాందోళనకు గురవుతున్నారు. ఈ దారుణ ఘటన మాచర్ల నియోజకవర్గంతో పాటు- ఏపీవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. టీడీపీ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. హత్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని టీడీపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను జిల్లా నేతలు టీడీపీ హై కమాండ్‌కు తెలిపారు. ఈ హత్యకు సంబంధించిన కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ప్రస్తుతం మాచర్ల నియోజకవర్గంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎలాంటి ఘటనలు చోటు-చేసుకోకుండా ముందస్తుగా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టారు. హత్యకు పాల్పడిన వారిని గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. ఘటన జరిగిన స్థలానికి దగ్గరలోని సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఇలాంటి ఘోరమైన ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్పు ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

## - బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి

పెద్ద కొత్తపల్లి ,మే 24.సమయజ్యోతి

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శనివారం రోజున కలెక్టర్ కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ జిల్లా అధికారి కార్యాలయంలో వారిని బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి ఖాజా నాజిమ్ అలీ అప్సర్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. వినతి పత్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్పు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తారని ఆశిస్తున్నామని అన్నారు. ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు విద్యా సంవత్సరం పూర్తి అయినవారికి ఉన్నత చదువుల కోసం మరొక కళాశాలలో చేరటానికి టీ సీ,మెమో, బోనఫైడ్ లు స్కాలర్షిప్పు ఫీజు రీయింబర్స్మెంట్ విద్యార్థులకు రాకపోవడంతో ఫీజులు కట్టిన తర్వాతనే ఇస్తామని వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేసున్నారని బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి అన్నారు. టీసి,మెమో, బోనఫైడ్ లు ఇవ్వక పోవడంతో విద్యార్థులు ఫీజులు కట్టలేక ఉన్నత విద్యను అభ్యసించ లేక మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. అదేవిధంగా ఏదైనా ఉద్యోగ పోస్టులకు అప్లై చేసుకోవడానికి సర్టిఫికెట్స్ లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్పు ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ప్రభుత్వం దృష్టికి వెంటనే తీసుకువెళ్లి నిధులు విడుదల చేయించాలని వినతిలో పేర్కొన్నారు.



లేనిపక్షంలో విద్యార్థి ఉద్యమాలు తీవ్రస్థాయిలో ఉంటాయని బిసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి అన్నారు.

# భీమలింగం కల్వర్టు రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలి బంధారపు రాములు

సమయజ్యోతి వలిగొండ మండలం మే 24



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ నుండి సుంకిశాల కాటేపల్లి రోడ్డులోని భీమలింగం మూసి కాల్వ కల్వర్టు రోడ్డు పనులను జూన్ మొదటి వారంలో పూర్తిచేసి వర్షాకాలం ఖరీఫ్ సీజన్ పంటకు రైతులకు సాగునీరు విడుదల చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా నాయకులు బంధారపు రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి వెంటనే భీమలింగం మూసి కాల్వ కల్వర్టు రోడ్డు పనులను పూర్తి చేయించి ఖరీఫ్ పంటకు సాగునీరు విడుదల చేయాలని కోరారు. జూన్ మొదటి వారంలో చేయనిచో వేలాది మంది రైతులతో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో ధర్నాలు చేపడతామని హెచ్చరించారు.

# అమెరికా పర్యటన ముగించుకొని ఇండియాకి తిరిగి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్సీ కవితక్కకు ఘన స్వాగతం పలికిన

## బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జెనిగల మహేష్ యాదవ్

కల్వకుర్తి మే 24 సమయజ్యోతి

ఇటీవల తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవితక్క అమెరికా పర్యటనకు వెళ్లారు పర్యటన ముగించుకొని ఇండియాకు తిరిగి వచ్చిన సందర్భంగా రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో ఘన స్వాగతం పలికిన కడ్తాల్ మండలం ఎక్కయిపల్లి గ్రామం బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జెనిగల మహేష్ యాదవ్



# కూకట్పల్లి ప్రెస్ క్లబ్ కొరకు శేరి సతీష్ రెడ్డికి వినతి పత్రం

## అందజేసిన కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య

కూకట్పల్లి, మే 24 , సమయజ్యోతి,ప్రతినిధి

కూకట్పల్లి నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ కోసం వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని,శనివారం రోజు ఉదయం కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డికి కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమాజ హితం కోసం పనిచేసే జర్నలిస్టుల కోసం ప్రెస్ క్లబ్ ను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించుకుని జర్నలిస్టులకు అందుబాటులోకి వెంటనే తీసుకువస్తానని,అలాగే జర్నలిస్టులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించడంతో పాటు హెల్త్ కార్డులు,ఇన్సూరెన్స్ అందిస్తామని,సమాజంలో జర్నలిస్టులు గౌరవప్రదంగా జీవించేలా చర్యలూ తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు పీ.వీ నాగరాజు,అడ్వైజర్ బి. కిషోర్ చారి, కో-ఆర్డినేటర్ ఎం.కళ్యాణ్ చక్రవర్తి, కోశాధికారి పుట్టి నగేష్, జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు,వి.సుజాత, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం. లక్ష్మి, కల్చరల్ సెక్రటరీ కాసాని రంజిత్ కుమార్, ఈసీ మెంబర్ రవీందర్ రెడ్డి, వీర శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ప్రత్యామ్నాయ పంటల్లో ఆయిల్ ఫామ్ కు ప్రాధాన్యతనివ్వాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ సమయజ్యోతి

రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని, ఈ సాగులో ఆయిల్ ఫామ్ కు ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. లోహియా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై "బంగారు రైతు" అవగాహన కార్యక్రమాన్ని కరీంనగర్ లోని కె.ఎస్.ఎల్ గార్డెన్ లో శనివారం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై మాట్లాడుతూ కేవలం వరి మాత్రమే కాకుండా ప్రత్యామ్నాయ పంటలపై కూడా రైతులు దృష్టి సారించాలని అన్నారు. డిమాండ్ ఎక్కువగా ఉండి ఉత్పత్తి తక్కువగా ఉండే పంటలపై దృష్టి పెట్టాలన్నారు. ఒక సీజన్లో వరి వేస్తే మరో సీజన్లో ప్రత్యామ్నాయ పంట వేయాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటలలో ఆయిల్ ఫాం సాగు ప్రయోజనకరమైనదని తెలిపారు. ఈ పంటలో అంతర పంట కూడా సాగు చేయవచ్చని అన్నారు. మూడు సంవత్సరాల పాటు కష్టపడితే 30 సంవత్సరాల నికర ఆదాయం ఈ పంట ద్వారా చేకూరుతుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం నాలుగు సంవత్సరాలకు గాను ఎకరానికి 51 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. ఎకరానికి 22,500 రూపాయల సబ్సిడీని బిందు సేద్యం కోసం సబ్సిడీ అందిస్తోందని వివరించారు. జిల్లాలో కేవలం 320 మంది రైతులు మాత్రమే 1200 ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగు చేస్తున్నారని అన్నారు. ఈ సాగు విస్తీర్ణాన్ని ఈ ఏడాది 3000 ఎకరాల వరకు విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆయిల్ ఫామ్ ద్వారా రైతులు లాభాలను అర్జించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, లోహియా సంస్థ సీఈవో సిద్ధాంత్ లోహియా, ప్రతీక్ పట్నాయక్ పాల్గొన్నారు.





# పంచాయితీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం

చండూరు మే 24 (సమయజ్యోతి):

నల్గొండ జిల్లా చండూరు మండల ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు,ఉపాధి హామీ సిబ్బందికి ఎంపిడిఓ బి.యాదగిరి అధ్యక్షతతో నర్సరీల యొక్క నిర్వహణ పై సమీక్షించడం జరిగింది. వన మహోత్సవం సంబంధించి గ్రామ పంచాయతీల వారీగా టార్గెట్లు ఇచ్చి పని ప్రదేశాలు గుర్తించి ప్రణాళికలు రూపొందించుటకు గాను ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



# జన్నారంలో నట్టల సప్నకు ఘన నివాళులు అర్పించిన తెలంగాణ నిరుద్యోగఉద్యమ సంఘం నేతలు

**జన్నారం 24 మే సమయజ్యోతి**

తెలంగాణ నిరుద్యోగ ఉద్య మ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారం జ న్నారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఇటీవల అనారోగ్యంతో గత మంగళవార%శీ% పాలమూరుకు చెందిన కళాకారిణి నట్టల స్వప్నకు శ్రద్ధాంజలి ఘటించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగామంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్ర జిల్లా ఇన్చార్జి లింగంపల్లిరాజలింగం మాట్లాడుతూ తెలంగాణ సాధించడంలో ముఖ్యపాత్ర పోషించిన వంటి కళాకారులు తెలంగాణ సాధించిన నేటి రోజుల్లో ఆత్మహత్యలు చేసుకోవడ%శీ% చూస్తుంటే చాలా బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణలోని అనాటి ఉమ్మడి పది జిల్లాల కళాకారులుతమ గోచిగుంగడేసి డప్పులు భుజానవేసి ఆట పాటల ద్వారా ప్రజల్ని చైతన్యపరిచి ఉద్యమానికి ఊతం అందించామని గుర్తు చేశారు. అలాగే తెలంగాణ వస్తే తమ బతుకులు మారుతాయని, ఢిల్లీ నుండి గల్లీ దాకా ప్రతి గల్లీలో గజ్జ కట్టి తమ ఆట పాటల ద్వారా ఊరువాడ తిరుగుతూ అర్ధాకలితో ఆటపాటలను నిర్వహించినాము కానీ తెలంగాణ ఏర్పడ్డ తర్వాత కళాకారులను విస్మరించడం చాలా బాధాకరం మని వాపోయారు. గత 15సంవత్సరాలనుండి ప్రభుత్వాలను అనేక విధాలుగా తమకళాకారుల గోడును రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి, మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎంపీలు, స్థానిక ప్రజాప్రతినిధులకు కూడా ఎన్నో విధాలుగా మొరపెట్టుకున్నప్పటికీ కూడా ఇప్పటికీ పట్టించుకోకపోవడం చాలా దారుణ మన్నారు. ప్రస్తుతం ఎలాంటి ఆట పాట కార్యక్రమాలు లేక పోవడంతో తెలంగాణఉద్యమ కళాకారుల నిరుద్యోగకళాకారుల కుటుంబాలు నేడు అల్లాడి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అదే కార్యక్రమం లో రాష్ట్రయాక్షన్ కమిటీ కొండుకూరిరాజు,సభ్యులు జిల్లా కళాకారులు ఆకుల నరేష్. గూడ రాజేందర్ .కొండుకూరి ప్రభుదాస్. ఆవునూరి సత్యం. కందుకూరి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.





# అజహర్ ను సన్మానించిన బయ్యారం రామాలయ కమిటీ

**బయ్యారం,సమయజ్యోతి,మే 24**

బయ్యారం మండల కేంద్రానికి చెందిన షేక్. అజహర్ ఆర్మీ లో ఉద్యోగం చేస్తు ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని తన స్వగ్రామానికి తిరిగి వచ్చాడు.ఈ విషయం తెలుసుకున్న బయ్యారం రామాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆర్మీ జవాన్ అజహర్ ను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ డాక్టర్ కృష్ణారెడ్డి,సెక్రటరీ కొల్లా వెంకటేశ్వరరావు,సభ్యులు మధు,వైఎస్,సత్తిబాబు,పెద్దినేని వెంకటేశ్వరరావు, ఉప్పలయ్య, బాబురావు, వెంకటనారాయణ,తిరుపతి రావు,గోపాల్,మల్లయ్య,నాగు, నర్సయ్య,సుమన్, నరేందర్, లింగయ్య ముస్లిం పెద్దలు షరీఫ్,బాబా,బాషా మీరా,కమల్, నాగుల్ మీరా,జిలాని తదితరులు పాల్గొన్నారు.




# మినీ ట్యాంక్ బండ్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

- జెసిపి ఎక్కి ఊరకుంట చెరువులో పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే.
- 2 కోట్ల 42 లక్షల నిధులతో హాస్టల్ మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

**బయ్యారం,సమయజ్యోతి మే 24.**

ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, బయ్యారం సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి సహాయ సహకారాలతో 10 రోజుల క్రితం కొత్తపేట- గంధంపల్లి గ్రామంలో ఇందిరా గాంధీ విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఊరకుంట చెరువును మినీ ట్యాంక్ బాండ్ గా అభివృద్ధి చేయాలని విన్నవించుకున్నారు.అందులో భాగమే ఊరకుంట చెరువును మినీ ట్యాంక్ బాండ్ గా తీర్చిదిద్దేందుకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య నిధుల నుండి 10 లక్షల రూపాయలు మంజూరు చేసి శనివారం మినీ ట్యాంక్ బాండ్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా జెసిపి ఎక్కి వారి చేతులమీదుగా ఊరకుంట చెరువులో పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామానికి 2 కోట్ల 42 లక్షల నిధులతో హాస్టల్ మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే భవిష్యత్తులో రామాలయం, హనుమాన్ టెంపుల్ కు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని గ్రామస్తులు కోరారు.దానికి వారు సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

అనంతరం గంధంపల్లి కొత్తపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు బోడ సాయి వివాహ రిసెప్షన్ కి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితోపాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ జూలకంటి సీతారాం రెడ్డి,కడియాల వెంకటరామయ్య, గోపాల్ ,కారుబోతుల రాంమ్మూర్తి అన్నపూర్ణ, సురేష్, , శివ, రవి,శీను, రాజు,





రామయ్య, దుర్గారావు, పుల్లన్న, పుల్లారి బాలకృష్ణ, చారి తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ తోటలో... దయ్యాలు ఉన్నాయ?

- రెండు వారాల క్రితం కేసీఆర్ కు లేఖ రాసింది నేనే
- నాకంటూ సొంత అజెండా ఏమి లేదు
- మా పార్టీలో కోవర్టులు ఉన్నారు
- పార్టీలో నాపై కుట్ర జరుగుతుంది

**చండూరు మే 24 (సమయజ్యోతి):**

తెలంగాణ రాజకీయ వర్గాలలో కలకలం రేపేలా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను రాసిన లేకపై స్పందిస్తూ కెసిఆర్ దేవుడు ఆయన చుట్టూ దయ్యాలు ఉన్నాయని వ్యాఖ్యలు చేయడం మరో సంచలనంగా మారింది. కెసిఆర్ కు లేఖ రాసింది మాత్రం తానేనని దానిని లీక్ చేసింది మాత్రం పార్టీలోనే వ్యక్తులే అని ఆరోపించారు. లేక వెనక పెద్ద కుట్ర జరిగిందని తీవ్రంగా మండిపడ్డారు. కెసిఆర్ కు తాను ప్రతిసారి లేఖలు రాస్తానని కానీ ఇప్పుడు బయటకు రావడం బాధాకరమని అన్నారు. తనకంటూ సొంత అజెండా ఏమీ లేదని మా పార్టీలో కోవర్టులు ఉన్నారు ఇక్కడ ఉండి పక్క పార్టీల వారికి సమాచారం చేరవేస్తున్నారని కావాలనే లేఖను బయటపెట్టారని వారు వ్యాఖ్యానించడం చర్చాంశానియమైనది. ఇప్పటికే బిఆర్ఎస్ లో కేటీఆర్, హరీష్ రావు మధ్య విభేదాలు నిజంగా ఉన్నాయా అనేది తెలంగాణ రాజకీయ వర్గాలలో, ప్రజలలో జరుగుతున్న చర్చ. ఎమ్మెల్సీ కవిత చేసిన వాక్యాలు ఎటువైపు దారితీస్తాయో రాజకీయ వర్గాలలో కొత్త వాదనలకు తెరతీయడంలో ఎటువంటి సందేహం లేదు.



# చిన్న గొల్లపల్లిలో పెట్రోల్ పంపును ప్రారంభించిన ప్రకాష్ గౌడ్

**శంషాబాద్. మే 24. సమయజ్యోతి**

పురపాలక సంఘం పరిధిలోని చిన్న గొల్లపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన జై భవాని ఫ్యూయల్ స్టేషన్ ను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. చిన్న గొల్లపల్లి తొండపల్లి రహదారిపై పెట్రోల్ పంపును ఏర్పాటుచేసిన స్థానిక మాజీ సర్పంచ్ జిట్టే సిద్ధులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభినందించారు. రూట్ లో పెట్రోల్ పంపును ఏర్పాటు చేయడం వలన పది -ఇరవై గ్రామాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. పెట్రోల్ డీజిల్ కోసం శంషాబాద్ వెళ్లాల్సిన ఇబ్బంది తప్పుతుందని సూచించారు. ప్రజలకు ఉపయోగపడే వీటిని ఏర్పాటు చేయడం వలన ప్రజలకు మేలు జరగడంతో పాటు ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. జిట్టే సిద్దులు ఏర్పాటుచేసిన పెట్రోల్ పంపు తో కొంతమందికి ఉపాధి లభిస్తుందని దీనికి అనుబంధంగా మరింతమంది జీవనోపాధి పొందే అవకాశం ఉంటుందని ప్రకాష్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు కోడిగంటి చంద్రారెడ్డి. కొలను మహేందర్ రెడ్డి. కమ్మరి చంద్ర చారి. కొండ గణేష్ గౌడ్. మంచర్ల గణేష్. కోడిగంటి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన జె కె మోహన్

**మదనాపురం.మే 24.సమయజ్యోతి**



మదనాపురం మండల నూతన తహసీల్దార్గా జే కె మోహన్ శనివారం బాధ్యతలను చేపట్టారు.ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ అబ్రహం లింకన్ ను డి ఎ ఓ ఆఫీసుకు బదిలీపై వెళ్లారు.ఈ సందర్భంగా నూతన తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కులం ఆదాయ ధ్రువ పత్రాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువ చేసి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు. అనంతరం ఆర్ ఐ, వీఆర్ఏ రెవెన్యూ సిబ్బంది తో సమావేశమయ్యారు. సిబ్బంది అందరూ తమ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు,

# కాంగ్రెస్ పార్టీ యువ నాయకునికి ఘన సన్మానం

**కల్వకుర్తి మే 24 సమయజ్యోతి**

మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అనుచరుడు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దున్న సురేష్ జన్మదినం సందర్భంగా కల్వకుర్తి పట్టణం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పెద్దల సమక్షంలో పార్టీ యువ నాయకుడు దున్న సురేష్ కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో ఘన సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ కాయితి విజయ్ కుమార్ రెడ్డి మిరియాల శ్రీనివాస్ రెడ్డి జిల్లెల్ల రాములు కౌన్సిలర్ ఎజాస్ ఆలీ పడకండి వెంకటేష్ దున్న భాస్కర్ శ్రీశైలం నేరేటి చిన్న వర్షపాకుల శేఖర్ రాహుల్ పరశు రాములు కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఈనెల 26వ తేదీన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క. పర్యటనను విజయవంతం చేయాలి ఎంఎల్ఏ డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట.మే 24.సమయజ్యోతి**

ఈనెల 26వ తేదీన అచ్చంపేట నియోజకవర్గనికి విచ్చేస్తున్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటనను విజయవంతం చేయాలి.ఎంఎల్ఏ డా చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శనివారము విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ.బల్మూరు మండలం గట్టు తుమ్మెన్ గ్రామనికి ఉపముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క ఉదయం 10:00 గంటలకు విచ్చేస్తున్నారు,పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం కార్యక్రమం ఉంటుందికాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయగలరనీ కోరారు.

# మృగాళ్లను బహిరంగంగా ఉరితీయాలి

## చిన్నారులపై అత్యాచారాలను తీవ్రంగా పరిగణించాలి

## కఠినంగా శిక్షలు వేస్తేనే...నేరాలు తగ్గుతాయన్న భావన

**అమరావతి,మే24(సమయజ్యోతి):**

కఠిన చర్యలు తీసుకోక పోవడం, సకాలంలో శిక్షలు పడకపోవడం వంటి కారణాల వల్ల లైంగిక వేధింపులు, ప్రేమదాడులు, అత్యాచారాలు ఆగడం లేదు. మృగాళ్లు విజృంభిస్తూనే ఉన్నారు. అత్యాచార ఘటనలు సాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటున్నా రోజూ ఎక్కో ఒకచోట ఘటనలు తారసపడుతున్నాయి. అలాగే వరుస ఘటనలు ఎపిలో ఆందోళన కలిగిస్తున్నాయి. మృగాళ్ల కారణంగా ఆడపిల్లలకు భయం కలుగుతోంది. మరీ ముఖ్యంగా చిన్నారులను కూడా ఈ రాక్షసులు వదిలి పెట్టడం లేదు. ఆడపిల్లలను కన్న తల్లిదండ్రులు మరింత క్షోభకు గురవుతున్నారు. పటిష్ట చట్టం తీసుకుని రావడం నిజంగా అభినందనీయం అనుకున్న వారు కూడా ఇప్పుడు భయపడేలా పరిస్థితులు దాపురించాయి. దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలకు కఠిన శిక్షలు పడేలా చూడాలని సత్వర శిక్షలు అమలు చేయాలని యావత్ దేశం కోరుకుంటున్న వేళ కఠిన చట్టాన్ని తీసుకుని వచ్చి అమలు చేయాల్సిఉంది. కడప జిల్లాలో నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసి, హత్య చేయడం కలకలం రేపింది. దీనిని బట్టి మృగాళ్లలో కించిత్ భయం కూడా కనిపించడం లేదు. కిరాతకుడని ఎన్‌కౌంటర్ చేయడమని ప్రజలాంతా నిలదీసారు. మహిళలు, బాలికలపై అత్యాచారాలు వంటి అఘాయిత్యాలకు పాల్పడితే ఉరిశిక్ష విధించేలా చట్టాన్ని రూపొందించాలి. మహిళలపై అత్యాచారానికి పాల్పడితే అతి త్వరగా నిందితులకు మరణశిక్ష పడేలా చట్టం తీసుకొని రావాలి. ఇటువంటి కేసుల్లో నిందితులను దోషులుగా నిర్ధారించే ఆధారాలున్నప్పుడు మూడు వారాల్లోగా అంటే 21రోజుల్లో తీర్పు వచ్చేలా చట్టాలను కఠినం చేయాలి. కానీ ఇటీవలి ఘటనలు మృగాళ్లలో భయాన్ని కలిగించడం లేదని తెలిస్తోంది. ప్రేమించిన అమ్మాయి పెళ్లికి నిరాకరించందనో లేక తనను ప్రేమించడం లేదనో లేకపోతే..ఒంటరి అమ్మాయిలను లేదా మహిళలను లక్ష్యంగా చేసుకుని రెచ్చిపోతున్నారు. రేప్‌లు చేయడం, హత్యలు చేయడం చాలా సులువైన పనిగా చూస్తున్నారు. ప్రతి జిల్లాలోను ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టుల్ని ఏర్పాటు చేయాలి. అత్యాచారం, యాసిడ్ దాడులు, వేధింపులు, లైంగిక వేధింపులు వంటి హింసాత్మక ఘటనల్లో నేరాల విచారణకు ప్రతి జిల్లాల్లోను ప్రత్యే కోర్టుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి. అంతేకాదు సోషల్ మీడియా వేదికగా బాధిత మహిళలకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారాలకు అడ్డుకట్టవేసేలా చట్టాన్ని రూపొందించారు. మహిళల గౌరవానికి భంగం కలిగించేలా పోస్టింగ్‌లు పెట్టేవారిపై ఉక్కుపాదం మోపాలి. నిజానికి ఆడవాళ్లపై అకృత్యాలు జరిగిన వెంటనే ఉపశమనం కలిగే చట్టం రావాలని తల్లిదండ్రులు, ప్రతి మహిళ, చెల్లి, ప్రతి ఇంట్లోని ఆడపిల్ల ఎదురు చూస్తోంది. అయితే చట్టాలు ఎన్ని ఉన్నా ప్రజల్లో మార్పులు మాత్రం రావడం లేదు. దుండగులను కఠినంగా అణచివేస్తే తప్ప మహిళలకు రక్షణ ఉండదని తేలిపోయింది. కఠినంగా అణచివేత చర్యలకు ఉపక్రమించాలన్ని సర్వత్రా విజ్ఞప్తులు వస్తున్నాయి. చిన్నారులపై అత్యాచారాలకు పాల్పడే వారిని బహిరంగ ఉరితీసే విధానం రావాలి.

# కర్తవ్య బోధన !(ఆధ్యాత్మికం)

**తిరుమల,మే24(సమయజ్యోతి):**

భగవద్గీత పారాయణం ప్రతి ఒక్కరికీ నిత్యకృత్యం కావాలి. శ్రీకృష్ణ భగవానుడు అర్జునుడికి కర్తవ్య నిర్వహణ ఎట్లా చేయాలో తెలియక తపన చెందే హృదయానికి ఉపశమనంగా అనుగ్రహించినటువంటి మహోపదేశం భగవద్గీత. అర్జునుడికే కాదు, కర్తవ్య నిర్వహణలో ఎదురయ్యే సమస్యలకి సందిగ్ధతకి సమాధానంగా భగవద్గీత ఈ నాటికీ ప్రమాణంగా నిలుస్తుంది, ఏ నాటికీ ప్రమాణంగా నిలుస్తుంది. ఏ పని ఎట్లా చేయాలి, ఎంత వరకు చేయాలి అనే సంశయం కలిగిన వ్యక్తికి ఒక శ్రేయ సాధనంగా భగవద్గీత ఉపయోగపడుతుంది. నాకు కర్తవ్యం ఏమిటో తెలియట్లేదు కానీ, 'ఏ శ్రేయస్యం నిశ్చితం భూహితన్మే' నేను శ్రేయస్సుని కోరుకుంటున్నాను, నాకేది శ్రేయస్సో అది చెప్పు అని అర్జునుడు అడిగినది. శ్రేయస్సుని పొందాలి అనుకున్నవాడికే ఏమైనా చెప్పడం అవసరం, ఆ శ్రేయస్సు కోరే వ్యక్తి ఏ స్తాయిలో ఉన్నా అందరికి అందేలా శ్రీకృష్ణ భగవానుడు అందించిన ఉపదేశమే భగవద్గీత. అది వ్యక్తి గతంగా చిన్న స్థాయిలో కావచ్చు, యువ స్థాయిలో కావచ్చు, ఒక గృహస్తుగా జీవించే వ్యక్తి స్థాయిలో కావచ్చు, లేక వ్యాపారమో, వాణిజ్యమో, ఔద్యోగికమో ఏదో రకమైన శ్రేయస్సుని పొందాలి, అది అత్మోజ్జీవ నకరమై ఉండాలి అనే వ్యక్తికి భగవంతుడు చేసిన అతి శక్తి వంతమైన ఉపదేశమే శ్రీమద్భగవద్గీత.మనకూ సంశయాలు తీరుతాయి, చేయాల్సిన కర్తవ్యం గుర్తితాం. చేసే తెలివి కలుగుతుంది. జీవితాన్ని సుఖమయం చేసుకుంటాం. ఉపద్రవాలు వస్తూనే ఉంటాయి, అవి ఉపశమించాలి, అపన్నులైన వ్యక్తులను ఆదుకొనే హృదయ సౌకుమార్యం ఏర్పడాలి. మనం చెదరకుండా ఉండేందుకు మనో ధైర్యం ఏర్పడాలి. ఇవన్నీ కలగాలని భగవంతుణ్ణి ప్రార్థిద్దాం.

# పంట మార్పిడితోనే మెరుగైన ఫలితాలు

## భూసారం నిలుస్తుందన్న అధికారులు

**విజయనగరం,మే24(సమయజ్యోతి):**

రైతులు పంట మార్పిడి చేసుకోవడం ద్వారా భూసారాన్ని కాపాడు కోవడంతో పాటు, పంటల దిగుబడి పెంచుకోవచ్చని వ్యవసాయాధికారులు తెలిపారు. ఏటా ఒకే పంట వెయ్యడం వలన దిగుబడులు ఆశించిన స్థాయిలో రావడం లేదని తెలిపారు. స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. రైతులు పంట మార్పిడే కాకుండా కనీసం రకాలను మార్చడం లేదన్నారు. చెరకులో నూతన రకాలు ఉన్నాయని వాటిని సాగు చేసుకోవాలని చెప్పారు. విత్తనం నిమిత్తం ప్రత్యేకంగా తోటలు పెంచుకోవాలని వివరించారు. ఆరునెలల వయసు గల చెరకును విత్తనంగా వాడాలని చెప్పారు. చెరకులో బిందు సేద్యం ద్వారా నీరు, ఎరువులు ఇవ్వాలని చెప్పారు. జిల్లాలో ఏటా పూర్తిస్థాయిలో వర్షాలు పడుతున్నా కురుస్తున్న రోజుల సంఖ్య తగ్గిపోతోందన్నారు. ఒకేసారి ఎక్కువ వర్షం పడుతోందని.. ఇదంతా వృథాగా పోతోందని వివరించచారు. ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. బిందు సేద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, రైతులకు 90 శాతం రాయితీ ఇస్తున్నారని చెప్పారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విజయవాడ చంద్రబాబు కాలనీలో విషాదం

## విద్యుత్ షాక్‌తో ముగ్గురు దుర్మరణం

**విజయవాడ,మే24(సమయజ్యోతి):**

విజయవాడ బెంజ్ సర్కిల్ సమీపంలో శనివారం ఉదయం విషాదం చోటుచేసుకుంది. చంద్రబాబు కాలనీలోని ఓ భవనంలో కరెంట్ షాక్ తగిలి ముగ్గురు మృతి చెందారు. మృతుల్లో దంపతులతోపాటు- ఇంటికొచ్చిన బంధువు కూడా ఉన్నారు. స్థానిక వివరాల మేరకు ... నారా చంద్రబాబు నాయుడు కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్ లో దంపతులు నివాసం ఉంటున్నారు. శనివారం ఉదయం 8 గంటల 20 నిముషాలకు భార్య ముత్యాలమ్మకు కరెంటు షాక్ తగిలి కుప్పకూలిపోయింది. ఆ సమయంలో అక్కడే ఉన్న భర్త ఆమెను కాపాడే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో అతనూ ప్రమాదానికి గురయ్యాడు. వీరిద్దరిని చూసిన వారి బంధువు వారిని కాపాడే ప్రయత్నం చేయగా అతడికి కరెటంట్ షాక్ కొట్టింది. దీంతో ముగ్గురు అక్కడిక్కడే మృతి చెందారు. ఇది గమనించిన స్థానికులు వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. మృతుల్లో ఒకరు ముత్యాలమ్మగా గుర్తించారు. మరో ఇద్దరి వివరాలను సేకరిస్తున్నారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఘాట్‌రోడ్డులో ఘోర ప్రమాదం

## లారీ,కారు ఢీకొని నలుగురు మృతి

**కడప,మే24(సమయజ్యోతి):**

కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం గువ్వలచెరువు ఘాట్ రోడ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు-చేసుకుంది. లారీ, కారు ఢీకొన్న ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. రాయచోటి నుంచి కడపకు కారులో వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గువ్వలచెరువు ఘాట్ రోడ్డు వద్దకు కారు రాగానే వెనుక వైపు నుంచి లారీ అతివేగంగా ఢీకొంది. ఆ వేగానికి లారీ కారుపై పడడంతో కారులో ఉన్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. కారుపై పడ్డ లారీని తీసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇంకా వాహనంలో ఎవరైనా ఉన్నారా అనేది తెలియాల్సి ఉంది. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుల్లో ఇద్దరు పెద్దలు, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పెద్ద శబ్ధంతో ప్రమాదం జరగడంతో స్థానికులు గమనించి వాహనాల వద్దకు పరుగులు తీశారు. అలాగే పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. లారీ ఢీకొనడంతో కారులో ఉన్నవారు అందులోకి చిక్కుకుపోయారు. దీంతో పోలీసులు, స్థానికులు కలిసి వారిని కారులో నుంచి బయటకు తీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతులు బద్వేల్ ప్రాంతానికి చెందిన వారుగా గుర్తించారు. బెంగళూరు నుంచి కారులో బద్వేల్‌కు వెళు తుండగా ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు

## పారిశుద్ధ్య నిర్వహణ ప్రథమ కర్తవ్యం

## ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యం

**శ్రీకాకుళం,మే24(సమయజ్యోతి):**

వచ్చేది వర్షాకాలం. వర్షాకాలంఒనే సీజనల్ వ్యాధులు ఇబ్బంది పెడుతాయి. ఏటా ఇలాంటి సమ్యలు చూస్తూనే ఉన్నాం. ఈ క్రమంలో ఇప్పటి నుంచే సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలి. వర్షాకాల వ్యాధులపై చైతన్యం చేయాల్సి ఉంది. రాష్ట్రంలో గతంలో ప్రజలు డెంగీ, తదితర వైరల్ జ్వరాలతో ఇబ్బందులు పడేవారు. కరోనా మరోమారు భయపెడుతోంది. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతలకు అలవాటు పడాలి. ఇది కొనసాగితే విషజ్వరాలు లేదా, అంటువ్యాధులు ప్రబలవని వైద్యనిపుణులు అంటున్నారు. ప్రతి ఏటా వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలడం సర్వసాధారణంగా మారింది. చలికాలం వచ్చే సరికి స్వైన్ ఫ్లూ లాంటి వ్యాధులు విజృంభిస్తుంటాయి. పట్టణాలు,పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశు భ్రతకు కారణమవుతున్నారు. ముఖ్యంగా దోమల వృద్ధికి అవకాశం ఉన్న ఉన్న నీటి తొట్లు, నీటి నిలువ ప్రదేశాల్లో నీటిని తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఇంటి మూలల్లో ఉన్న ఉపయోగంలో లేని వస్తువులను తీసివేసి, దోమల లార్వా వృద్ధికి అవకాశం లేకుండా చేసే చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పారిశుద్ధ్య నిర్వహణ పైన పైన దృష్టి సారించి సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునే ప్రయత్నం ప్రారంభిం చాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇళ్ళ ముందు కానీ లేదా ఇంటి లోపల నీటి నిలువ ఉండే ప్రాంతాల్లో నీటిని తొలగించే ప్రయత్నం చేయడం లేదా వాటిపైన నూనెను చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దీంతోపాటు ఇళ్లలో ఉన్న పనికిరాని లేదా ఉపయోగం లేని లేని వస్తువులను తొలగించుకోవాలని కోరారు. అప్పుడేసీజనల్ వ్యాధులను రాకుండా నిరోధించగలమని అన్నారు. కాలువల్లో వాడిపడేసిన వ్యర్తాలను, ప్లాస్టిక్‌ను పడేయడం వల్ల కూడా మురికినీరు నిలిచి పోతోంది. దీనికి ప్రజలే బాధ్యత వహించాలి. అయితే కరోనా పరిస్తితి కారణంగా ఇప్పుడు ప్రజలకు గుణపాఠం వచ్చిందనే చెప్పాలి. అయితే ఇది ఎంతకాలం అన్నది కూడా చూడాలి. మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల ప్రజలను తీవ్రంగా భయపెట్టింది. ఇకపోతే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం మరో రకంగా కనిపిస్తోంది. పారిశుద్ధ్య లేమి కారణంగానే ఇటువంటి వ్యాధులు ప్రబలుతున్న విషయం సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజలు పురపాలకసంస్థపై ధ్వజమెత్తుతున్నారు. అపరిశుభ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు విజృంభించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యమవు తుందని అధికారులు అభిప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశాలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు దోమల నివారణతో పాటుగా పారిశుద్ధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి. ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశుద్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేసి, పారిశు ద్ధ్య నిర్వహణలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు. ఇళ్ళలో పారిశు ద్ధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పదేపదే కోరుతున్నారు.

# కేరళను తాకిన రుతుపవనాలు

## 16 ఏళ్ల తరవాత ముందే వచ్చేసిన నైరుతి

## రెండురోజుల్లో ఎపిలోకి ప్రవేశించే అవకాశం

**తిరువనంతపురం,మే24(సమయజ్యోతి):**

నైరుతి రుతుపవనాలు శనివారం కేరళను తాకాయి. దాదాపు ఎనిమిది రోజులు ముందుగానే కేరళలోకి రుతుపవనాలు ప్రవేశించినట్లు భారత వాతావరణ శాఖ శనివారం తెలిపింది. 2009 తర్వాత రుతుపవనాలు అంచనాల కంటే ముందుగా రావడం ఇదే మొదటిసారి. చివరిసారిగా 2009, 2001 సంవత్సరాల్లో ఇంత త్వరగా రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయి. అప్పుడు మే 23న రాష్ట్రాన్ని రుతుపవనాలు తాకాయి. ఇప్పుడు 16 ఏళ్ల తర్వాత మళ్లీ ఇంత తొందరగా రాష్ట్రంలోకి రుతుపవనాలు ప్రవేశించడం ఇదే తొలిసారి. ఈ ఏడాది ముందుగానే రుతుపవనాలు వస్తాయి ఐఎండి ఇప్పటికే తెలిపింది. ఈ క్రమంలో శనివరాం ఉదయం నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయని కేంద్ర వాతావరణ శాఖ ప్రకటించింది. దీంతో కేరళలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక మరో రెండు రోజుల్లో రుతుపవనాలు విస్తరిస్తాయి. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించనున్నాయి. 2009లో మే 23న రుతుపవనాలు ప్రవేశించాయి. మళ్లీ ఇన్నాళ్లకు త్వరగా రుతుపవనాలు వచ్చాయి. సాధారణ తేదీ కంటే 8 రోజులు ముందే రుతుపవనాలు వచ్చినట్లు- ఐఎండీ పేర్కొంది. వాస్తవంగా రోహిణి కార్తె సమయంలో ఎండలు మండిపోతుంటాయి. అలాంటిది ఈ ఏడాది ఆ పరిస్థితులు తలెత్తలేదు. ఇక రోహిణి కార్తె మే 25 ఆదివారం రానుంది. ఇది జూన్ 8 వరకు ఉంటుంది. రాహిణి కార్తె సమయంలో ఎండలు భగభగ మండిపోతాయి. తీవ్ర ఉష్ణోగ్రతతో బండరాళ్లు కూడా పగిలిపోతాయంటారు. అలాంటిది ఈ ఏడాది ఆ పరిస్థితులు కనిపించకపోవడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తొలిసారిగా 1918 మే 11న రుతుపవనాలు ప్రవేశించిన రికార్డ్ ఉంది. అలాగే రుతుపవనాలు ఆలస్యంగా వచ్చిన రికార్డు ఉంది. 1972లో జూన్ 18న రుతుపవనాలు ప్రారంభమయ్యాయి. గత 25 సంవత్సరాల్లో అత్యంత ఆలస్యంగా రుతుపవనాలు 2016లో వచ్చాయి. జూన్ 9న రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించాయి. ఇదిలా ఉంటే రుతుపవనాల రాకతో మే 29 వరకు కేరళ, తీరప్రాంత కర్ణాటకలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. తమిళనాడు, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లలో కూడా రాబోయే ఐదు రోజుల్లో అక్కడక్కడ వర్షాలు మరియు ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

# మన సంప్రదాయంలో యోగా ముఖ్యం

## అంతర్జాతీయ యోగా నిర్వహించడం అదృష్టం

## హోం మంత్రి వంగలపూడి అనిత

**విశాఖపట్నం,మే24(సమయజ్యోతి):**



భారత్‌లో సంప్రదాయంగా వస్తున్న వ్యవస్థ యోగా అని ఏపీ హోంమంత్రి అనిత అన్నారు. యోగా ఆరోగ్యానికి అవసరమని అన్నారు. నిత్యం యోగాతో మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సన్నాహకంలో భాగంగా విశాఖలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్రలో మంత్రులు డీబీవీ స్వామి, అనిత పాల్గొన్నారు. విశాఖ బీచ్ రోడ్‌లో యోగాసనాలు వేశారు. అనంతరం మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. 11వ యోగా దినోత్సవం విశాఖలో నిర్వహించనుండటం అదృష్టం అన్నారు. దీనికి ప్రధాని రావడం మరింత సుదినమని అన్నారు. రోజూ గంట ఆసనాలు వేస్తే రోజంతా ఉత్సాహంగా ఉంటాం. వచ్చే నెల 21న విశాఖలో జరిగే యోగా దినోత్సవానికి ప్రధాని మోదీ హాజరవుతారని మంత్రి అనిత తెలిపారు. ఆరోగ్యమే మనకు గొప్ప ఆస్తి అని మంత్రి డీబీవీ స్వామి అన్నారు. అందరిలో ఆరోగ్య భద్రత పెరిగిందని, ప్రస్తుతం పాత తరం ఆహారపు అలవాట్ల వైపు అడుగులు వేస్తున్నామని చెప్పారు. విశాఖలో జరిగే యోగా దినోత్సవంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# కృత్రిమ అవయవాలతో ఆత్మస్థయిర్యం

## ఆత్మవిశ్వాసంతో

## ముందుడగు వేసే శక్తి

## ఎన్‌టీఆర్ ట్రస్టు, సుధీక్షణ్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

**విజయవాడ,మే24(సమయజ్యోతి):**

ప్రమాదాల్లో కాళ్లు, చేతులు కోల్పోయిన వారికి, విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ అవయవాలు అమర్చడం ద్వారా వారిలో మానసిక ధైర్యం లభిస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. అంతేగాకుండా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసే శక్తి చేకూరుతుందని అన్నారు.. ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు చేయడం, కృత్రిమ అవయావాలు పంపిణీ చేయడం వంటి గొప్ప కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఎన్‌టీఆర్ ట్రస్టు, సుధీక్షణ్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.శుక్రవారం విజయవాడలోని బసవపున్నయ్య భవన్‌లో ఎన్‌టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో డా. బండ్లమూడి బసవేశ్వరరావు సమక్షంలో ఉచిత దంత వైద్య శిబిరం జరిగింది. కార్యక్రమంలో 300 మందికి ఉచితంగా దంత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అదేవిధంగా ఎన్‌టీఆర్ ట్రస్టు, సుధీక్షణ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 150 మందికి కృత్రిమ చేతులు, కాళ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ జి.లక్ష్మిశ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులతో మాట్లాడి, మందులు పంపిణీ చేశారు. పేదలకు భరోసా కల్పించేలా కార్యక్రమాలను నిర్వహించిన నిర్వాహకులను కలెక్టర్ అభినందించారు.

# టీమ్ఇండియా కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్

## వైస్ కెప్టెన్ గా రిషబ్ పంత్ నియామకం

## ఇంగ్లండ్ పర్యటనకు టీమిండియా జట్టు ప్రకటన

భారత టెస్టు క్రికెట్ లో నూతన శకం షురూ అయ్యిందని చెప్పవచ్చు. సుదీర్ఘ ఫార్మాట్ లో రోహిత్ శర్మ, వారసుడిగా యువ ఆటగాడు శుభ్ మన్ గిల్ ను బీసీసీఐ శనివారం ఎంపిక్ చేసింది. అందరూ ముందుగానే ఊహించినట్లుగానే టెస్ట్ జట్టు కెప్టెన్సీ పగ్గాలను గిల్ చేతిలో పెట్టింది. ఈ మేరకు వచ్చే నెలలో ఇంగ్లండ్ పర్యటనకు టీమిండియా జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది. సారథిగా శుభ్ మన్ గిల్, వైస్ కెప్టెన్ గా రిషబ్ పంత్ ను సెలక్ట్ చేసింది. మొత్తం 18 మంది ఆటగాళ్లతో జట్టును ప్రకటించింది బీసీసీఐ. జూన్ 20 నుంచి ఇంగ్లండ్ తో 5 టెస్టుల సిరీస్ జరగనున్న సంగతి తెలిసిందే. కాగా గిల్ టీం ఇండియాకు 37వ టెస్ట్ కెప్టెన్ కానున్నాడు. 25 ఏళ్ల గిల్ టీం ఇండియాకు 5వ అతి పిన్న వయస్కుడైన టెస్ట్ కెప్టెన్. ఇంగ్లాండ్ గడ్డపై బ్యాట్‌తోనే కాకుండా కెప్టెన్సీలోనూ బాగా రాణించడం ఇప్పుడు గిల్ ఎదుర్కొనే కఠినమైన సవాలు. అర్ష్‌దీప్ సింగ్ తొలిసారి టెస్ట్ జట్టులోకి ఎంపికయ్యాడు. శార్దుల్ ఠాకూర్ కూడా జట్టులోకి తిరిగి వచ్చాడు. ఆస్ట్రేలియా పర్యటనలో అద్భుతంగా రాణించిన ఓపెనర్ యశస్వి జైస్వాల్, ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి తమ స్థానాన్ని నిలుపుకోగలిగారు. సాయి సుదర్శన్, కరుణ్ నాయర్ కూడా జట్టులో ఉన్నారు. %ఖూా% 2025లో గుజరాత్ టైటాన్స్ తరపున అద్భుతమైన బ్యాటింగ్ చేసినందుకు సుదర్శన్ కు బహుమతి లభించింది. కరుణ్ నాయర్ 8 సంవత్సరాల తర్వాత టీమ్ ఇండియాలోకి తిరిగి వచ్చాడు. 2024-25 రంజీ ట్రోఫీలో విదర్భ తరపున ఆడుతున్నప్పుడు అతను 863 పరుగులు చేశాడు. అందుకే ఇప్పుడు సెలెక్టర్లు అతనికి చాలా కాలం తర్వాత అవకాశం ఇచ్చారు.ఇంగ్లండ్లో జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో పేస్ అటాక్‌కు నాయకత్వం వహిస్తాడు. అర్ష్‌దీప్ సింగ్, మహ్మద్ సిరాజ్ వంటి ఫాస్ట్ బౌలర్లు కూడా బుమ్రాకు మద్దతుగా ఉంటారు. స్పిన్ బౌలింగ్ బాధ్యత కుల్దీప్ యాదవ్, జడేజా భుజాలపై ఉంటుంది. భారత్ %జం% ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్ మొదటి టెస్ట్ మ్యాచ్ లీడ్స్‌లో జరగనుండటం గమనించదగ్గ విషయం. దీనితో, 2025-27 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ చక్రం ప్రారంభమవుతుంది. రెండవ టెస్ట్ బర్మింగ్‌హామ్‌లో, మూడవ టెస్ట్ లార్డ్స్‌లో నాల్గవ టెస్ట్ మాంచెస్టర్‌లో జరుగుతుంది. టెస్ట్ సిరీస్‌లోని చివరి 5వ మ్యాచ్ కెన్నింగ్టన్ ఓవల్‌లో జరుగుతుంది. కాగా 2020లో ఆస్ట్రేలియాపై గిల్ టెస్టు క్రికెట్?లో ఎంట్రీ ఇచ్చాడు. టెస్టుల్లోనూ గిల్ ఓపెనర్?గానే ప్రస్థానం ప్రారంభించాడు. వచ్చీ రావడంతోనే ఓపెనర్?గా బరిలోకి దిగిన గిల్ రెండు ఇన్నింగ్స్?ల్లో వరుసగా 45, 35లి స్కోర్లు నమోదు చేశాడు. అలా ఓపెనింగ్ స్థానాన్ని పరిమితం చేసుకున్న గిల్, ఇంటాబయట అనేక విజయాల్లో కీలక పాత్ర పోషించాడు.ఇప్పటివరకు 32 టెస్టులకుగానూ గిల్ 59 ఇన్నింగ్స్?ల్లో బ్యాటింగ్?కు దిగాడు. 35 యావరేజ్?తో 1893 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలు, 7 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 128 టెస్టుల్లో గిల్?కు అత్యధిక స్కోర్?గా ఉంది. ఇందులో ఆసియాలో 1177 పరుగులు చేశాడు. ఇటీవల కాలంలో టీమ్ఇండియాకు అతి తక్కువ వయసులోనే కెప్టెన్?గా ఎంపికైన ప్లేయర్?గా గిల్ రికార్డ్? కొట్టాడు. ఇక ఇదివరకు వన్డే, టీ20 ఫార్మాట్?లలో టీమ్ఇండియాకు వైస్ కెప్టెన్?గా వ్యవహరించిన అనుభవం ఉంది. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ నెగ్గిన టీమ్ఇండియా జట్టులో కెప్టెన్ రోహిత్?కు శుభ్?మనే డిప్యూటీగా వ్యవహరించాడు.అటు ఐపీఎల్?లోనూ గిల్ కెప్టెన్?గా తనదైన మార్క్ చూపిస్తున్నాడు. 2024లో తొలిసారి గుజరాత్ టైటాన్స్? పగ్గాలు అందుకున్న గిల్ ఆ సీజన్?లో కాస్త తడబడ్డాడు. అయినప్పటికీ ప్రస్తుత సీజన్?లో కెప్టెన్సీ, బ్యాటింగ్? రెండింట్లోనూ తనదైన మార్క్ చూపిస్తున్నాడు. ఈసారి గుజరాత్?ను ఇప్పటికే ప్లేఆఫ్స్?కు చేర్చాడు. అటు బ్యాట్?తోనూ అదరగొడుతున్న గిల్ 13 మ్యాచ్?ల్లో 636 పరుగులు చేశాడు. కాగా, రోహిత్ రిటైర్మెంట్? తర్వాత టీమ్ఇండియాకు కొత్త కెప్టెన్ ఎవరా అని పెద్ద చర్చే జరిగింది. తొలి నుంచి ప్రచారం జరిగినట్లుగానే సెలక్టర్లు కూడా గిల్ పేరు ఖరారు చేశారు. దీంతో రోహిత్ వారసుడిగా గిల్ కొత్త అధ్యాయం మొదలు పెట్టనున్నాడు. అయితే అంతర్జాతీయ క్రికెట్?లో జట్టును నడిపించడం సవాలుతో కూడుకున్న పనే. అందులోనూ అత్యుత్తమ జట్టైన టీమ్ఇండియాకు కెప్టెన్సీ వహించడంతో గిల్?పై భారీగానే అంచనాలు ఉన్నాయి. కెప్టెన్?గా తొలి సిరీస్?తోనే గిల్?కు కఠిన పరీక్ష ఎదురుకానుంది. ఇంగ్లాండ్ గడ్డపై సిరీస్? నెగ్గడం గిల్ ముందున్న అసలైన సవాల్. పైగా ఈ సిరీస్?తోనే డబ్ల్యూటీసీ సైకిల్ ప్రారంభం అవ్వనుండడం వల్ల టీమ్ఇండియా ఫ్యాన్స్? ఘనమైన ఆరంభం ఆశిస్తున్నారు. ఇక జట్టులో తనకంటే సీనియర్లు బుమ్రా, రాహుల్, జడేజాను ఎలా సమన్వయం చేస్తాడన్నది ఆసక్తికరం. ఐసీసీ ఈవెంట్లలో భారత్? ఇప్పటివరకు డబ్ల్యూటీసీ టైటిల్ మాత్రమే నెగ్గలేదు. ఈ టోర్నీలో రెండుసార్లు ఫైనల్?కు చేరుకున్నా, డబ్ల్యూటీసీ టైటిల్ భారత్?కు కలగానే మిగులుతోంది. విరాట్ కెప్టెన్సీలో 2021, రోహిత్ సారథ్యంలో 2023లో టీమ్ఇండియాకు ఫైనల్?లో నిరాశే మిగిలింది. ఇక కొత్త కెప్టెన్ గిల్ నేతృత్వంలోనైనా భారత్ డబ్ల్యూటీసీ 'గద' అందుకోవాలని టీమ్ఇండియా ఫ్యాన్స్ అతడికి ఫ్యాన్స్ ఆల్? ది బెస్ట్ చెబుతున్నారు.





## పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఆర్సీబీ

ఐపీఎల్ 2025లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుతో జరిగిన మ్యాచ్??లో సన్?రైజర్స్ హైదరాబాద్ టీమ్ ఘన విజయం సాధించింది. శుక్రవారం జరిగిన మ్యాచ్?లో 42 పరుగుల తేడాతో గెలుపొందింది. తద్వారా పాయింట్ల పట్టికలో అగ్రస్థానంపై కన్నేసిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు షాక్ ఇచ్చింది హైదరాబాద్ జట్టు. అయితే ఈ ఓటమితో ఆర్సీబీ పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి పడిపోయింది. పంజాబ్ కింగ్స్ జట్టు రెండో స్థానానికి చేరుకుంది. అదే సమయంలో పాయింట్ల పరంగా (17) ఇరు జట్లకు ఒకటే కాగా నెట్‌రన్‌రేట్‌లో మాత్రం పంజాబ్ (ం0.389) కంటే ఆర్సీబీ (ం0.255) వెనుకబడింది. అందుకే ఆర్సీబీని వెనక్కినెట్టింది పంజాబ్. ఆ జట్టుకు ఇంకా రెండు మ్యాచులు ఆడాల్సి ఉండగా బెంగళూరుకు ఒకటే మిగిలి ఉంది.టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు, నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 231 పరుగులు చేసింది. తొలి డౌన్‌లో వచ్చిన ఇషాన్ కిషన్ (94లిబీ 48బంతుల్లో 7ఐ4, 5ఐ6) అర్ధశతకంతో చెలరేగాడు. త్రుటిలో శతకం తప్పినా తన ఇన్నింగ్స్?తో అదరగొట్టాడు. క్రీజులో నిలదొక్కుకుంటూ బౌండరీల వర్షం కురిపించాడు. అభిషేక్ శర్మ(34బీ 17 బంతుల్లో 3ఐ4, 3ఐ6), అనికేత్ వర్మ (26బీ 9 బంతుల్లో 1ఐ4, 3ఐ6), క్లాసెన్ (24బీ 13 బంతుల్లో 2ఐ4, 2ఐ6) బాగానే ఆడారు.హైదరాబాద్ బ్యాటర్లలో నితీశ్ రెడ్డి (4) మినహా మిగతావారంతా కనీసం ఒక్క ఫోర్ కొట్టకుండా క్రీజును వీడలేదు. అభినవ్ మనోహర్ (12బీ 11 బంతుల్లో 1ఐ4), కమిన్స్ ( 13లిబీ 6 బంతుల్లో 1ఐ4) ఫర్వాలేదనిపించారు. బెంగళూరు బౌలర్లలో రొమారియో షెపర్డ్ 2 వికెట్లు పడగొట్టగా, భువనేశ్వర్, లుంగి ఎంగిడి, సూయష్, కృనాల్ తలో వికెట్ పడగొట్టారు. భారీ లక్ష్యంతో రాయల్? ఛాలెంజర్స్ బెంగళూరు 189 పరుగులకే ఆలౌటైంది. ఓపెనర్లు ఫిలిప్ సాల్ట్, విరాట్ కోహ్లీ తప్ప మిగతా నిరాశపరిచారు. తద్వారా ఓటమి చవిచూసింది.

## బుమ్రాకు టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలు ఎందుకివ్వలేదు?

చాలా కాలంగా, జస్‌ప్రీత్ బుమ్రా కూడా టెస్ట్ జట్టు కెప్టెన్సీ రేసులో ఉన్న సంగతి తెలిసిందే. కానీ సెలెక్టర్లు గిల్ వైపే మొగ్గు చూపారు. అయితే ఈ నిర్ణయం వెనుక కారణం కూడా వెలుగులోకి వచ్చింది. జట్టు ప్రకటన తర్వాత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ టెస్ట్ కెప్టెన్‌గా బుమ్రాను కాదని.. శుభ్‌మాన్ గిల్‌ను ఎందుకు ఎంచుకున్నారో వివరించారు. అయితే బుమ్రా మొత్తం సిరీస్ ఆడతాడనే గ్యారెంటీ లేదని అగార్కర్ అన్నారు. ఇంగ్లాండ్‌తో జరిగే ఐదు టెస్టులకూ బుమ్రా అందుబాటులో ఉంటాడని తాను అనుకోలేదని అగార్కర్ అన్నారు. అతను మూడు మ్యాచ్‌లు ఆడినా లేదా నాలుగు మ్యాచ్‌లు ఆడినా, మనం ఫిజియో బృందంతో కలిసి దీనిని అంచనా వేయాల్సి ఉంటుందని తెలిపారు. బుమ్రా ఫిట్‌నెస్, పనిభారాన్ని దృష్టిలో ఉంచుకుని సెలక్షన్ కమిటీ ఈ నిర్ణయం తీసుకుందని అజిత్ అగార్కర్ చేసిన వ్యాఖ్యలను బట్టి స్పష్టంగా అర్థం అవుతోంది. ఒక ఫాస్ట్ బౌలర్‌గా, ఇంగ్లాండ్‌లో వరుసగా ఐదు టెస్టులు ఆడటం ఏ ఆటగాడికైనా సవాలు వంటిది. దానికి తోడు, కెప్టెన్సీ బాధ్యతను చేపట్టడం అతనికి మరింత ప్రమాదకరంగా ఉండేది. బుమ్రా గాయం చరిత్ర కూడా ఈ నిర్ణయానికి ఒక ముఖ్యమైన కారణం అయ్యింది. ఆస్ట్రేలియా పర్యటనలోని తొలి టెస్ట్ మ్యాచ్‌లో బుమ్రా భారత జట్టును విజయపథంలో నడిపించాడు కానీ చివరి టెస్ట్ మ్యాచ్‌లో నిరంతరం బౌలింగ్ చేస్తూ గాయపడ్డాడు. దీని తరువాత, అతను మైదానంలోకి తిరిగి రావడానికి చాలా సమయం పట్టింది. శుభ్ మన్ గిల్ అన్ని టెస్టులు ఆడేందుకు ఫిట్ గా ఉండటం, అందుబాటులో ఉండటం ఒక కారణమైతే..తన కెప్టెన్సీలో అవగాహన, సహనాన్ని ప్రదర్శించాడు. ముఖ్యంగా ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ కు కెప్టెన్ గా ఉన్నప్పుడు గిల్ తనను తాను వ్యూహాత్మకంగా ఉంటాడనే నమ్మకాన్ని నిరూపించుకున్నాడు. అందుకే భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సెలక్షన్ కమిటీ సైతం అతనికి జట్టు నాయకత్వాన్ని అప్పగించింది. ఇంగ్లండ్ ను ఎదుర్కొండంపై క్లిష్టపరిస్థితుల్లో ఫాస్ట్ బౌలర్లపై కాస్త ఒత్తిడి ఎక్కువగానే ఉంటుంది. బుమ్రా పనిభారాన్ని నిర్వహించడం చాలా ముఖ్యం. అందుకే బుమ్రా ఎలాంటి ఒత్తిడి లేకుండా తన బౌలింగ్‌పై మాత్రమే దృష్టి పెట్టగలిగేలా కెప్టెన్సీ బాధ్యతను గిల్‌కు ఇచ్చారు. ఇప్పుడు అందరి దృష్టి ఇంగ్లాండ్ క్లిష్ట పరిస్థితుల్లో తన కొత్త పాత్రలో టీమ్ ఇండియాను ఎలా నడిపిస్తాడనే దానిపై ఉంటుంది.

### టీమిండియా జట్టు ఇదే:

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్, వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీశ్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధృవ్‌కే జురెల్, ధృవ్‌షింగ్‌టన్ జురెల్ జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్ దీప్, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్.



## యువరాజ్ సింగ్‌కు కొత్త బాధ్యత



క్రికెట్ లెజెండ్, 2011 ప్రపంచ కప్ విజేత జట్టులోని కీలక సభ్యుడు యువరాజ్ సింగ్ ఇప్పుడు కొత్త ఇన్నింగ్స్ షురూ చేశాడు. ఈసారి యువీ భారత్ తోపాటు ప్రపంచవ్యాప్తంగా క్రీడల వృద్ధిని పునరుజ్జీవింపజేయడం లక్ష్యంగా ప్రోలిథిక్ టాలెంట్ ఏజెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ అనే కొత్త అథ్లెట్ నిర్వహణ సంస్థను ప్రారంభించారు. సిక్స్-హిట్స్ పరాక్రమానికి..భారత్ 2011 ప్రపంచ కప్ విజయంలో కీలక పాత్ర పోషించిన యువరాజ్ సింగ్, భారత్ వెలుపల అథ్లెటిక్స్ అభివృద్ధి కోసం ప్రోలిథిక్ టాలెంట్ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించనున్నాడు. దీనికోసం ఏజెన్సీ భారత క్రికెట్, ఐపీఎల్ స్టార్ అభిషేక్ శర్మను కూడా ఎంపిక చేసింది. కోచింగ్ ప్రపంచంలో సిక్సర్లు కొట్టనున్న యువరాజ్ సింగ్ కు పెద్ద బాధ్యత అప్పగించింది.ప్రోలిథిక్‌లో మెంటర్‌షిప్ పాత్రలో చేరడం గురించి యువరాజ్ సింగ్ మాట్లాడుతూ, 'నా ప్రయాణాన్ని తిరిగి చూసుకున్నప్పుడు, ఏదైనా క్రీడా కెరీర్‌లో మనుగడ సాగించడానికి, విజయం సాధించడానికి సరైన మార్గదర్శకత్వం, ఫిట్‌నెస్, ఆహారం, మానసిక బలం ఎంత ముఖ్యమో నేను గ్రహిస్తాను. మనం ప్రోలిథిక్ తో చేస్తున్నది నేను ప్రారంభించినప్పుడు నాకు ఉంటే బాగుండు అని నేను కోరుకుంటున్నాను. ఒక బ్రాండ్ మాత్రమే కాకుండా ఒక అథ్లెట్ సమగ్ర అభివృద్ధిని చూసే బృందం. ఈ సహకారం తరువాతి తరాన్ని మానసికంగా మరింత పదునుగా, బలంగా, మరింత సిద్ధంగా ఉండేలా శక్తివంతం చేస్తుందని చెప్పుకొచ్చాడు. ప్రోలిథిక్ ఎఫర్ట్ డైరెక్టర్.. 200 నాటౌట్ సినిమా వ్యవస్థాపకుడు రవి భాగ్‌చంద్కా మాట్లాడుతూ, 'ప్రతి అథ్లెట్‌లోని అత్యుత్తమ ప్రతిభను బయటకు తీసుకురావడానికి మేము సమిష్టిగా కృషి చేస్తున్నందున ఈ వెంచర్ పరివర్తన చెందుతుందని నేను నమ్ముతున్నాను. మనం చేపట్టబోయే ఉత్తేజకరమైన మిషన్ ఖచ్చితంగా గేమ్ ఛేంజర్ అవుతుంది. అబుదాబి %ు%10, మాక్స్ 60 కరేబియన్ టోర్నమెంట్ వంటి అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాల్గొన్న న్యూయార్క్ స్ట్రైకర్స్ యజమాని సాగర్ ఖన్నా మాట్లాడుతూ, 'క్రీడలలో రాణించడానికి మద్దతు ఇవ్వడమే మా లక్ష్యం అభిషేక్ వంటి మంచి ప్రతిభ ఉన్న ఆటగాళ్లతో పనిచేయడం మాకు అలా చేయడంలో సహాయపడుతుంది' అని అన్నారు.



## విరాట్ అలసిపోయినట్లు అనిపిస్తుంది

### టెస్ట్ ఫార్మాట్ నుంచి చాలా త్వరగా రిటైర్ అయ్యాడు - కోహ్లీ రిటైర్మెంట్‌పై వీరేంద్ర సెహ్వాగ్ కీలక ప్రకటన

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకోవడంపై కొంతమంది అభిమానులకు ఇప్పటికీ నమ్మకం లేదు. చాలా మంది విరాట్ కోహ్లీ తన రిటైర్మెంట్‌ను తిరిగి తీసుకొని టెస్ట్ క్రికెట్‌కు తిరిగి రావాలని కోరుకుంటున్నారు. అదే సమయంలో కొంత మంది మాజీ భారత క్రికెటర్లు కూడా విరాట్ కోహ్లీ కొంచెం ముందుగానే రిటైర్ అయ్యారని భావిస్తున్నారు. ఇందులో వీరేంద్ర సెహ్వాగ్ పేరు కూడా ఉంది. విరాట్ కోహ్లీ రిటైర్మెంట్‌పై వీరేంద్ర సెహ్వాగ్ నుంచి మరోసారి కీలక ప్రకటన వెలువడింది. ఐపీఎల్ 2025లో శుక్రవారం రాత్రి సన్‌రైజర్స్ హైదరాబాద్, ఆర్సీబీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ 43 పరుగుల మంచి ఇన్నింగ్స్ ఆడాడు. దీన్ని చూసిన వీరేంద్ర సెహ్వాగ్ మరోసారి తాను ఇంకా రెండేళ్లు టెస్ట్ క్రికెట్ ఆడగలిగేవాడని అన్నాడు. ఖచ్చితంగా విరాట్ టెస్ట్ ఫార్మాట్ నుంచి చాలా త్వరగా రిటైర్ అయ్యాడని తాను అనుకుంటున్నట్లు చెప్పుకొచ్చాడు. విరాట్ కోహ్లీ తన ఫిట్‌నెస్‌ను గమనిస్తే.. ఇంకా రెండు సంవత్సరాలు సులభంగా ఆడగలిగేవాడని వీరేంద్ర సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు. కానీ ఈ నిర్ణయం వెనుక గల కారణాలను విరాట్ కోహ్లీ మాత్రమే చెప్పగలడని పేర్కొన్నాడు. ఇది కోహ్లీ వ్యక్తిగత నిర్ణయమని లేదా విరాట్ అలసిపోయినట్లు అనిపిస్తుందని సెహ్వాగ్ అన్నాడు. ఐపీఎల్ 2025 తర్వాత టీమిండియా జూన్‌లో ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. భారత్, ఇంగ్లాండ్ 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు ముందే విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. మే 12న సోషల్ మీడియాలో ఒక పోస్ట్‌ను షేర్ చేయడం ద్వారా విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. విరాట్ కోహ్లీ కంటే ముందు రోహిత్ శర్మ మే 7న సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ద్వారా ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. ఇద్దరు దిగ్గజాలు వారం వ్యవధిలో రిటైర్మెంట్ ప్రకటించడంతో అభిమానులు చాలా ఆశ్చర్యపోయారు.





# సినిమాహాళ్ల బంద్ నిర్ణయం తప్పు



## పవన్ సినిమాకు ముందే

## ఎందుకీ దురాలోచన

## మండిపడ్డ మంత్రి కందుల దుర్గేశ్

జూన్ 1వ తేదీ నుంచి సినిమా హాళ్లు బంద్ చేయాలని ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయంపై విచారణ చేపట్టాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రికందుల దుర్గేష్ ఆదేశిచారు. అసలు డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సినిమా రిలీజ్ సమయంలోనే ఇలాంటి నిర్ణయం ఎందుకు అని ప్రశ్నించారు. . హరిహర వీరమల్లు సినిమా విడుదలకు ముందు థియేటర్లు మూసి వేయాలని ఎందుకు నిర్ణయం తీసుకున్నారో తెలుసుకోవడం కోసమే విచారణ అన్నారు.. ఈ నిర్ణయం వెనుక ఎవరు ఉన్నారో తెలుసుకోవాలని హోం శాఖ ముఖ్య కార్యదర్శికి దిశానిర్దేశం చేసినట్లు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి తెలియచేయకుండా ఎందుకు ఈ నిర్ణయం తీసుకున్నారో తెలుసుకోవడం కోసమేనని అని.. సినిమా ఇండస్ట్రీకి సంబంధించి అన్ని రకాల సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. సినిమా రంగానికి సంబంధించిన ఏ సమస్యనైనా సానుకూలంగా పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.. రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించకుండా జూన్ 1 నుండి థియేటర్లు మూసివేయాలని ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయం సరైంది కాదని హితవుచెప్పారు.. సినిమా రంగానికి సంబంధించి ఒక కొత్త పాలసీను కూడా తీసుకురాబోతున్నాం అని వెల్లడించారు.. సినీ పరిశ్రమనికి ప్రభుత్వం తరఫునుంచి పూర్తి సహకారం ఉంది... పర్సంటేజ్ పెంచాలని ఎగ్జిక్యూటర్స్ అడుగుతున్నారనేది తెలిసిందన్నారు. ఏపీ, తెలంగాణలో థియేటర్స్ అన్ని లీజుకు తీసుకొని నడుపుతున్నారు... హరిహర వీరమల్లు సినిమా విడుదలకు ముందు ఈ వాతావరణం ఎందుకు వచ్చిందని చాలామంది అడుగుతున్నారని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.. ఎంక్వయిరీ మొదలైంది. ఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూటర్స్, ప్రొడ్యూసర్స్.. సంపూర్ణంగా వారికీ ఉపయోగపడే వాతావరణాన్ని ఇవ్వడానికి డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సముఖంగా ఉన్నారు.. సినిమా రేట్ల విషయంలో కూడా ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఎన్టీవీకి వెల్లడించారు.

# విజయ్ రౌడీ జనార్ధన్‌లో కీర్తి సురేశ్



'మహానటి' చిత్రంతో జాతీయ ఉత్తమ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అవుతుంది. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండి, నటనకు ప్రాధాన్యమున్న చిత్రాలను ఎంచుకున్న కీర్తి సడెన్‌గా, తన పాత్రల ఎంపిక విషయంలో రూట్ మార్చింది. తన 'వెర్షన్ 2.0' ని ఆవిష్కరిం చేందుకు సిద్ధమవుతున్నట్టు- తెలుస్తోంది. ఈ మార్పుకు నిదర్శనం విజయ్ దేవరకొండతో ఆమె నటించబోయే సినిమా 'రౌడీ జనార్ధన్' అని చెప్పాలి. రవికిరణ్ కోలా దర్శకత్వంలో దిల్ రాజు నిర్మిస్తున్న ఈ 'రౌడీ జనార్ధన్' చిత్రంలో కీర్తి సురేష్ రొమాంటిక్ పాత్రలో కనిపించబోతుంది. అంతే కాదు ఈ చిత్రంలో విజయ్ దేవరకొండతో లిప్ లాక్ సన్నివేశాలు కూడా ఉండవచ్చని పుకార్లు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు కీర్తి సురేష్ ఏ హీరోతో లిప్ లాక్ సన్నివేశాల్లో నటించలేదు. 'సర్కారు వారి పాట' చిత్రంలో మహేష్ బాబుతో రొమాంటిక్ సన్నివేశాలు ఉన్నప్పటికీ లిప్ లాక్ మాత్రం లేదు. మరి, 'రౌడీ జనార్ధన్' లో మాత్రం ఇది నిజం కావచ్చని అంచనా వేస్తున్నారు. ఎందుకంటే ప్రజంట్ కీర్తి ఐడియాలజీ మొత్తం చేంజ్ అయ్యింది.. తన కెరీర్‌లో ప్రయోగాలు చేయడానికి వెనుకాడటం లేదు. నెట్‌ప్లిక్స్ కోసం 'అక్క' అనే వెబ్ సిరీస్‌లో బోల్డ్‌గా నటించబోతున్నట్లు తెలుస్తుంది. పాత పద్ధతిలో వెళితే పని అవ్వదని గ్రహించిన ఈ అమ్మడు రూట్ మార్చినట్లు- తెలుస్తుంది.

# బాలీవుడ్ నటుడు ముకుల్ దేవ్ కన్నుమూత

## సంతాపం తెలిపిన జూనియర్ ఎన్టీఆర్ తదితరులు




బాలీవుడ్ నటుడు ముకుల్ దేవ్ (54) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్న ఆయన ముంబయిలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారని కుటుంబసభ్యులు, సన్నిహితులు ఈ విషయాన్ని తెలియజేశారు. ముకుల్ దేవ్ మరణం దిగ్భ్రాంతికి గురిచేసిందంటూ సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. ముకుల్ దేవ్‌తో ఉన్న అనుబంధాన్ని టాలీవుడ్ హీరో ఎన్టీఆర్ గుర్తుచేసుకున్నారు. ముకుల్ మరణించడం బాధాకరం.'అదుర్స్'లో ఆయనతోపాటు- వర్క్ చేసినప్పుడు ఆయన నిబద్ధత తెలిసింది. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నా అని ఎక్స్ వేదికగా విచారం వ్యక్తం చేశారు. ముకుల్‌ను గుర్తుచేసుకుంటూ బాలీవుడ్ ప్రముఖులు పోస్టలు పెడుతున్నారు. ఆయన ఇక లేరనే విషయాన్ని నమ్మలేకపోతున్నట్లు- మనోజ్ బాజ్‌పాయ్ విచారం వ్యక్తం చేశారు. గొప్ప కళాకారుడని.. కాలం ఆయన్ని త్వరగా తీసుకెళ్లిపోయిందన్నారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు. ముకుల్ ఆత్మకు శాంతి చేకూరాలని సోనూసూద్ పోస్ట్ పెట్టారు. 'సింహాద్రి', 'సీతయ్య', 'మాస్' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను అలరించిన నటుడు రాహుల్ దేవ్ సోదరుడే ముకుల్. సీరియల్ నటుడిగా కెరీర్‌ను మొదలుపెట్టిన ముకుల్ పలు హిందీ సినిమాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. 'దస్తక్'తో నటుడిగా వెండితెరకు పరిచమైన ఆయన బాలీవుడ్‌లోనే కాకుండా తెలుగు, పంజాబీ, కన్నడ చిత్రాల్లోనూ నటించారు. రవితేజ హీరోగా నటించిన 'కృష్ణ'తో విలన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ఆ సినిమా తర్వాత 'కేడి', 'అదుర్స్', 'సిద్ధం', 'మనీ మనీ మోర్ మనీ', 'నిప్పు', 'భాయ్' చిత్రాల్లో నటించారు. 2022లో విడుదలైన 'అంత్ ది ఎండ్' తర్వాత ఆయన సినిమాల్లో కనిపించలేదు.

# గేమ్‌ఛేంజర్ ఏడున్నర గంటల నిడివి

## చిత్ర ఎడిటర్ షమీర్ కీలక వ్యాఖ్యలు




రామ్‌చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వం వహించిన చిత్రం 'గేమ్ ఛేంజర్' చిత్రాన్ని ఉద్దేశించి చిత్ర ఎడిటర్ షమీర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సినిమా నిడివి ఏడున్నర గంటలన్నారు. శంకర్‌తో వర్క్ చేయడం తనకు మంచి అనుభూతిని అందించలేదన్నారు. గేమ్‌ఛేంజర్'కు ఎడిటర్‌గా నేను కొంతకాలం వర్క్ చేశా. నేను వర్క్ చేసినప్పుడు ఆ సినిమా నిడివి సుమారు ఏడున్నర గంటలు. దానిని నేను మూడు గంటలకు ట్రిమ్ చేశా. మూడేళ్ల తర్వాత నాకు వేరే కమిట్‌మెంట్స్ ఉండటం వల్ల ఈ ప్రాజెక్ట్ నుంచి పక్కకు జరగాల్సి వచ్చింది. దురదృష్టవశాత్తూ ఇది నాకు సరైన అనుభూతిని అందించలేదని షమీర్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. 'గేమ్ ఛేంజర్' నిడివి గురించి ఎడిటర్ చెప్పిన మాటలు తమని షాక్‌కు గురిచేస్తున్నాయని నెటిజన్లు అంటున్నారు. నేను అనుకున్న దానిప్రకారం ఈ సినిమా నిడివి 5 గంటల వరకు ఉండాలి. సమయాభావం వల్ల కొన్ని సీన్స్ కట్ చేయాల్సివచ్చింది. దీంతో కథ అనుకున్నవిధంగా రాలేదని శంకర్ అన్నారు.

# జూన్ 1 నుంచి థియేటర్ల బంద్ లేదు

## కావాలనేకొందరు తప్పడు ప్రచారం

జూన్ 1వ తేదీ నుంచి తెలుగు రాష్ట్రాల్లోసినిమా థియేటర్ల బంద్ ఏమీ లేదని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ప్రకటించింది. థియేటర్లకు కూడా పర్సంటేజీ విధానం అమలు చేయాలని డిమాండ్ చేసిన నేపథ్యంలో శనివారం ఫిల్మ్ ఛాంబర్‌లో డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లతో నిర్మాతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. అనంతరం సమావేశానికి సంబంధించిన వివరాలను ఫిల్మ్ ఛాంబర్ కార్యదర్శి దామోదర ప్రసాద్ వెల్లడించారు. థియేటర్ల బంద్ అనేది తప్పుగా చిత్రీకరించారు. చర్చలు జరగకపోతే, జూన్ 1వ తేదీ నుంచి అలాంటి నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందన్నది మాత్రమే నిజం. కానీ, అందరూ థియేటర్లు మూసి వేస్తారన్న సమాచారాన్నే ప్రచారం చేశారు. ప్రస్తుతం అలాంటిదేమీ లేదు. కేవలం ఒక్క సినిమాను దృష్టిలో పెట్టుకుని థియేటర్‌లను బంద్ చేస్తున్నామనడం సరికాదు. కొన్ని వార్తలు బిజినెస్‌ను దెబ్బతీస్తాయి.

# ప్రభాస్ ..సో కూల్ మ్యాన్

## మాళవిక ఆసక్తికర వ్యాఖ్యలు



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ గురించి మాళవిక షాకింగ్ కామెంట్స్ చేసింది. ఆమె చేసిన కామెంట్లు- ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. వీరిద్దరూ కలిసి ది రాజాసాబ్ మూవీలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రభాస్ గురించి బయట విని నిజంగా అతను చాలా సైలెంట్ గా ఉంటాడేమో.. ఎలా మాట్లాడాలి అనుకుంటూఉన్నాను. కానీ నా అంచనాలు పూర్తిగా ఫెయిల్ అయింది. ఎందుకంటే ప్రభాస్ చాలా సింపుల్ గా అందరికీ సరదాగా ఉంటారు. అంత పెద్ద స్టార్ అయినా సరే ఎలాంటి ప్రౌడ్ ఉండదు. అందరితో కలిసి సరదాగా మాట్లాడుతూ కనిపిస్తారు. ఆయన సెట్ లో ఉన్నంత సేపు సందడిగా ఉంటుంది. అస్సలు బోర్ కొట్టదు. జోక్స్ వేసి నవ్విస్తారు. ఎలాంటి వారిని అయినా ఒకే విధంగా పలకరిస్తారు' అంటూ చెప్పకొచ్చింది మాళవిక. త్వరలోనే రాజాసాబ్ టీజర్ రిలీజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయని అంటూ తెలిపింది. మారుతి డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాపై మంచి అంచనాలు ఉన్నాయి. ఫస్ట్ -టైమ్ ఇందులో ప్రభాస్ హర్రర్ సినిమాలో కనిపిస్తున్నారు. రీసెంట్ గానే డబ్బింగ్ వర్క్ స్టార్ట్ అయింది. త్వరలోనే టీ-జర్ వస్తుందనే వార్తలు వినిపిస్తున్నాయి. రీసెంట్ గానే హాలిడే ట్రిప్ నుంచి ప్రభాస్ ఇంటికి వచ్చిన సంగతి తెలిసిందే. వచ్చిన వెంటనే రాజాసాబ్ పనుల్లో బిజీగా గడుపుతున్నాడు.

# ప్రశాంత్ వర్మను ఆడేసుకుంటున్న నెటిజన్లు

డైరెక్టర్ ప్రశాంత్ వర్మ 'హను మాన్' సినిమాతో సంచలనం సృష్టించాడు. దీంతో వర్మ రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. టాలీవుడ్ లో మాత్రమే కాదు.. బాలీవుడ్ కూడా అతని టాలెంట్ గుర్తించింది. అయితే తన డైరెక్షన్‌లో ఎనౌన్స్ చేసిన అధీర, జై హనుమాన్ ఎంత వరకు వచ్చాయో అప్డేట్ లేదు. కథ అందించిన 'మహాకాళి' కి హీరోయిన్ ఫిక్స్ కాలేదు. ప్రభాస్‌తో మూవీ అంటూ వార్తలొచ్చాయి.. ఉందో లేదో కూడా తెలియదు. మరీ హనుమాన్ డైరెక్టర్ ఏం చేస్తున్నట్లు-..? జై హనుమాన్, అధీరా ఈ రెండు సినిమాలకు కనీసం హీరో ఎవరో ఆడియన్స్‌కు తెలుసు. కానీ ఈ లేడీ ఓరియెం-టె-డ్ ప్రాజెక్ట్ 'మహాకాళి' లో ఫిమేల్ లీడ్ ఎవరో తెలియదు. ఇక హనుమాన్ జయంతి రోజున, జై హనుమాన్ మూవీ అప్డేట్ ఇస్తాడేమో, అనుకుని చూస్తున్న ఆడియన్స్‌కు పెద్ద షాక్ ఇచ్చాడు ప్రశాంత్. మూవీలకు కామ పెట్టి పీవీసీయు అనే క్లాతింగ్ వెబ్ సైట్ స్టార్ట్ చేశారు. ఇక ఈ ఎనౌన్స్ మెంట్ చూసిన మూవీ లవర్స్‌కు కోపం కట్టలు తెంచుకుంది .దీంతో నెటిజన్లు మండిపడుతున్నారు.



EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685